WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మార్చి 29, 2025 | సంపుటి - 21 | సంచిక 192 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడు మంగళ్ పాండే

మార్చి 29... మంగళ్ పాండే బ్రిటీష్ సైనికాధికారిని కాల్చి చంపిన రోజు

4



TV3 CHANNEL

## మరోమారు ప్రధాని విదేశీ పర్యటన

### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీంలక షెడ్యూల్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది.

4లో..

## రాహుల్ అమెరికా పర్యటన

### వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడిరచినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసం దర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు.



## విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి

### తల్లికి తీవ్ర అస్వస్థ...ఆసుపత్రిలో చికిత్స

- మృతిపై అనుమానాలు..?
- అమీన్ పూర్ మున్సిపాలిటీలోని రాఘవేంద్రనగర కాలనీలో ఘటన





2

జిన్నారం /పటాన్ చెరు మార్చి 28 (నినాదం):

విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి చెందిన ఘటన అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తల్లి తీవ్ర అస్వస్థతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నది. ఈ హృదయ విదారక ఘటన అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో గురువారం రాత్రి జరిగింది. ఒకే కుటుంబంలో ముగ్గురు పిల్లలు మృతి చెందడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడక పల్లి గ్రామానికి చెందిన అవురి జింతల చెన్నయ్య గత కొంతకాలంగా కటుంబంతో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.

## మయన్మార్ అతలాకుతలం

- భూకంప తీవ్రతకు భవనాలు నేలమట్టం
- శిథిలాలను పరిశీలించిన సైనిక ప్రతినిధి
- థాయిలాండ్, చైనాలోనూ ప్రకంపనలు
- భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా
- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట
- భారత్‌లోనూ పలు చోట్ల భూ ప్రకంపనలు

న్యూఢిల్లీ,మార్చి28(నినాదం):

భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతల మయ్యింది. అనేక భవనాలు కుప్పకూలాయి. మయన్మార్ దేశవ్యాప్తంగా చాలా చోట్ల భవనాలు, పాత వంతెనలు కుప్పకూలినట్లు వార్తలొస్తు న్నాయి. ఇందులో ఓ వేయి పడకల ఆస్పత్రి కూడా ఉందన్న వార్త ఆందోళన

వివరాలు 2, 4 లో..



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



### బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు

- ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య రావొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- రివ్యూ మీటింగులో మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, వేం నరేందర్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్ష ణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.

హైదరాబాద్, నినాదం:

శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై.., అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించా రు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని

2లో



### పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి

## జాతీయ హోదా ఇవ్వలేం

### తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, నినాదం:

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు



## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

### ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు, దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరణ

2

## బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు

హైదరాబాద్, నినాదం:

బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు.





## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

నాగర్ కర్నూల్, నినాదం:

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది.

తరువాయి 2లో..

## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

### అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

### పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి : కవిత



హైదరాబాద్, నినాదం:

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తు న్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు.

2లో



## భావస్వే స్వేచ్ఛను గౌరవించాలి

### అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది

### సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు


2లో

## యువకుడిని నరికి చంపిన యువతి తండ్రి

### ప్రేమ వ్యవహారంతోనే ఘటన

పెద్దపల్లి, నినాదం:

పుట్టిన రోజే ఓ యువకుడిని యువతి తండ్రి గొడ్డలిలో అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరేళ్ల సాయికుమార్ గౌడ్ (17) వేరే సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో సాయి తన పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా అక్కడకు వచ్చిన యువతి తండ్రి సాయిపై గొడ్డలితో వేటు వేశాడు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి



**మొదటిపేజీ తరువాయి**

దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.




## విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి

చెన్నయ్యకు భార్య రజిత అలియాస్ లావణ్య, ముగ్గరు పిల్లలు సాయిక్రిష్ణ(12), మధుప్రియ(10), గౌతమ్(8) ఉన్నారు.గురువారం రాత్రి 9గంటల సమయంలో పిల్లలతో కలిసి రజిత అన్నం, పెరుగు తిన్నారు.చెన్నయ్య అన్నం, పప్పు మాత్రమే తిన్నాడు.పెరుగు తినలేదు. ఆ తరువాత చెన్నయ్య వాటర్ ట్యాకంర్‌తో చందానరగ్‌కు నీటి సరఫరా కోసం వెళ్లి తిరిగి రాత్రి 11గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చాడు.భార్య రజిత తలుపులు తీసింది. అప్పటికే పిల్లలు నిద్రపోతున్నారు.అయితే రాత్రి 3గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో బిగ్గరగా అరిచింది. చెన్నయ్య పక్కింటి వాళ్ల సహాయంతో తన భార్యను బీరంగూడలోని పానేసియా ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది.ఇంట్లో నిద్రిస్తున్న పిల్లలను పరిశీలించగా ముగ్గురు మృతి చెందారు.పిల్లల మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విష ఆహారం తినడంతోనే మృతి చెందారా..?తినే ఆహారంలో ఎవరైన విషం కలిపారా లేదా ఇతర కారణాలు ఏమై ఉంటాయి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సంఘటన స్థలాన్ని అమీన్ పూర్ సీఐ నరేశ్,ఎస్ఐ లు విజయ్ రావు, సోమేశ్వరి పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించి రజిత భర్త చెన్నయ్యను విచారించి పలు వివరాలు నమోదు చేసుకున్నారు. క్లూస్ టీమ్, పోలీస్ లు విచారణ జరుపుతున్నారు.



## మయన్మార్ అతలాకుతలం..

ఈ ఘటనలో ఎవరైనా మరణించిందీ, ఎంతమంది గాయపడ్డదీ తెలియాల్సి ఉంది. థిలాల కింద ఎందరున్నారన్న దానిపై ఆరా తీస్తున్నారు. సహాయక చర్యలు సాగుతున్నాయి. క్షతగాత్రుల సంఖ్య అధికంగానే ఇక్కడే ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఇక్కడ అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఓ ఆంగ్లవార్తా సంస్థ కూడా పేర్కొంది. చాలా మంది తమ ఆత్మీయుల కోసం శిథిలాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు. శుక్రవారం ఉదయం మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం సంభవించిది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండలే అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ దేశ స్టాక్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇక తొలిసారి ప్రకంపనలు రాగానే బ్యాంకాక్‌లో మెట్రో సేవలను నిలిపివేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. రెండోసారి ప్రకంపనలకు ఏకాంగా మెట్రో రైళ్లు కూడా ఊగిపోయాయి. చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో కూడా తీవ్ర స్థాయిలోనే భూకంపం వచ్చింది. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు–చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ సమాజం సాయం అందించాలని మయన్మార్‌లోని సైనిక పాలకులు కోరారు. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. భూకంపం కారణంగా బ్యాంకాక్‌లో ఇద్దరు చనిపోయారు. నగరంలో కుప్పకూలిన 30 అంతస్తుల భారీ భవనం కింద 43 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల కోసం దీనిని నిర్మిస్తున్నారు.



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

### హన్మకొండలో

# టాటూగ్యాంగ్ హల్‌చల్

**భారీ దోపిడీకి పక్కా స్కెచ్..**
**ఓ ఇంట్లో భారీ దోపిడీ**
**సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు**
**అంతర్రాష్ట్ర ముఠా పనేనని అనుమానాలు**

వరంగల్ :
వరంగల్‌లో ''టాటూ గ్యాంగ్''.. భారీ దోపిడీలకు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగిన ఈ ముఠా టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది..సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు.. వాళ్ళ ఒంటిపై ప్రతి ఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా భావిస్తున్నారు. విద్యారణ్యపురిలో దోపిడీకి పాల్పడిన ఈ ముఠా ఆ ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారు.. విలువైన వస్తువులు దొంగిలించారు.. సీసీ కెమెరాల్లో వాళ్ల దోపిడి దృశ్యాలు అంతా రికార్డయ్యాయి. అర్థరాత్రి దోపిడికి పాల్పడిన ముఠా రెండున్నర గంటలపాటు ఆ ఇంట్లోనే గడిపినట్టుగా సీసీ కెమెరా ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాలను బట్టి పోలీసులు గుర్తించారు.. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటించకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళ్ళు ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, టీమ్స్ గుర్తించాయి.. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని.. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు.. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు.. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.



## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, నినాదం:
బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణుప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## యువకుడిని నరికిచంపిన యువతి తండ్రి

మొదట సాయి మెడపై అమ్మాయి తండ్రి వేటు వేయగా.. తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిని నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయినప్పటికీ అతడిని వదలలేదు. సాయి కుమార్‌ను కాపాడటానికి స్నేహితులు కూడా వెనకే పరిగెత్తారు. కానీ బొడ్రాయి దగ్గర మళ్లీ వరుసగా సాయిపై గొడ్డలి పోట్లు పడ్డాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిని నరికిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.




# భావస్వేచ్ఛను గౌరవించాలి

**న్యూఢిల్లీ, నినాదం:**

కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే



ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల బాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్ధవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసే వరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహా కుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదా




నికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.



# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్దం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ది పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ది కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావు లేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికార పక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్దాంత నిబద్దతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్దాంతం ఇది. ఈ సిద్దాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్ఛీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్దాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంట నడుస్తారు.

# మోడీ, రాహుల్ విదేశీ పర్యటనలు





## వచ్చే నెలలో ప్రధాని థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిధ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడిరచింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడిరచినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంత మాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండిరచింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడిరది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు



**బ్యాంకాక్, నినాదం:**

మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడిరచింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడిరచింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. మ 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

### భూకంపాలపై ప్రధాని మోడీ ఆరా

థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటు చేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి.

## బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన

# తొలి సైనికుడు మంగళ్ పాండే



**మార్చి 29... మంగళ్ పాండే బ్రిటీష్ సైనికాధికారిని కాల్చి చంపిన రోజు**

**బ్రిటిష్ రాచరిక నిరంకుశ పాలనను, పక్షపాత ధోరణిని, పంటి బిగువున భరిస్తూ, ఎదురించలేక, తలవంచుకుని బానిసలుగా బతుకుతున్న భారతీయుల నిస్సత్తువకు నూతన శక్తిని ప్రసాదించి, ఆలోచనలను స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వైపుకు మళ్లించిన స్వేచ్ఛా ప్రియుడు మంగళ్ పాండే. మూడు పదుల వయసు చూడకుండానే ప్రాణ త్యాగానికి సిద్ధపడి, ఉరి కంబాన్ని ముద్దాడిన యువ కిషోరం పాండే.1857 నాటికి యావద్భారతాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్న బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించి . ఆ కొసలో సిపాయిల తిరుగుబాటుగా చరిత్ర పుటల్లో నిలిచిన. ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంకు బీజం వేసి, ధిక్కార స్వరాన్ని వినిపించి, సంగ్రామానికి మీసాన్ని మెలితిప్పి, చావు తప్పదని తెలిసి, మొక్కవోని ధైర్య సాహసాలను ప్రదర్శించి, భారత జాతికి మార్గదర్శకునిగా నిలిచిన మేరు నగ ధీరుడు మంగళ్ పాండే.**

1857, మార్చి 29... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మరచి పోలేని దినం. ప్రాణాలను పణం గా పెట్టి, బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడుగా మంగళ్ పాండే చరిత్ర పుటల్లో చేరిన రోజు.

బెంగాల్ నేటివ్ ఇన్ ఫాంట్రీ లో ఒక సాధారణ సిపాయిగా పనిచేసిన మంగళ్ పాండే 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటాని నాంది పలికాడు.

1827, జూలై 19న ఉత్తరప్రదేశ్ లోని బలియా జిల్లా నాగ్వ గ్రామంలో జన్మించి, 34 వ బ్రిటిష్ బెటాలియన్ లో పనిచేసిన అతిచిన్న వయస్సు గల బ్రాహ్మణ యువకుడు మంగళ్ పాండే, తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దూషణకు దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు.

అలా 1857, మార్చి 29న కలకత్తాలో బ్రిటీష్ సార్జెంట్ పై మంగళ్ పాండే దాడిచేయడంతో సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికింది.

భారతీయుల్లో బానిసత్వ భావాన్ని పారద్రోలుతూ.. స్వాతంత్ర్య కాంక్షని ఉవ్వెత్తున రగిలించిన తొలి ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు. అప్పటి వరకు బ్రిటీష్ పాలకుల అజమాయిషీని భరిస్తూ, సామాజిక వివక్ష, లెక్కలేనన్ని అవమానాలు, అంగీకరించలేని స్థాయిలో అసమానతలను సైతం పంటి బిగువన భరిస్తూ వచ్చిన భారతీయ సిపాయిలు.. చివరికి తమ మనోభావాలను దెబ్బతీసేందుకు బ్రిటీషర్లు ప్రయత్నించడంతో తిరగబడ్డారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాట గతి రీతినే సమూలంగా మార్చేసింది. బ్రిటిష్ పాలకుల పక్షపాతం సిపాయిల్లో తిరుగుబాటు జ్వాల రగిలించింది. 1856లో లార్డ్ కానింగ్ ప్రవేశపెట్టిన జనరల్ బ్రిటీష్ ఎన్‌లిస్ట్‌మెంట్ యాక్ట్ ప్రకారం సిపాయిలు బ్రిటీష్ పాలనలోని ఏ దేశంలోనైనా విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో కొంతమంది హిందువులు ఈ యాక్ట్‌పై నిరసన తెలిపారు. అలాగే 1856లోనే రాయల్ కంపెనీ ఎన్‌ఫీల్డ్ తుపాకుల్ని సైన్యంలోకి ప్రవేశ పెట్టింది. వీటిల్లో వినియోగించే తూటాలను సిపాయిలు నోటితో కొరికి అమర్చాల్సి ఉండేది. కానీ.. ఈ కొరకాల్సిన భాగంలో ఆవు, పంది కొవ్వుని పూశారనే వదంతి అంతటా వ్యాపించింది. దీంతో ఆవును పవిత్రంగా భావించే హిందువులతో పాటు.. పందిని అపవిత్రంగా భావించే ముస్లింలు ఈ తుపాకుల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫిబ్రవరి 26, 1857న ప్రయోగాత్మకంగా తుపాకుల్ని పరీక్షించాలని బ్రిటీషర్లు ఆదేశించగా.. బారక్‌పూర్‌లోని 19వ దళం సిపాయిలు వ్యతిరేకించారు. దీంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

### సిపాయిల తిరుగుబాటు

అనంతరం 1857, మార్చి 29న అదే బారక్‌పూర్‌లోని 34వ పటాలానికి చెందిన మంగళ పాండే తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దీంతో అతనిపై దూషణకి దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అనంతరం 19, 34 పటాలాలను రద్దు చేశారు. అయితే.. ఈ తిరుగుబాటు దావానంలా దేశం మొత్తం వ్యాపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో సిపాయిలు ఆ తూటాలను వినియోగించేందుకు నిరాకరించారు. దీంతో వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి.. పదేళ్లు జైలు శిక్ష విధించారు. పాండే తిరుగుబాటు స్ఫూర్తితో.. ఢిల్లీ చేరిన సిపాయిలు భక్తఖాన్ ఆధ్వర్యంలో ఎర్రకోటలో ప్రవేశించి.. బహదూర్ షాని భారతదేశ చక్రవర్తిగా ప్రకటించి ఉద్యమానికి నాయకత్వం వహించమని కోరారు. కాన్పూర్‌లోనూ నానా సాహెబ్ నాయకత్వంలో తిరుగుబాటు ప్రారంభమైంది. కానీ.. సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో

ఈ తిరుగుబాటు నీరు గారిపోయింది. బహదూర్ షాని బ్రిటీషర్లు అదుపులోకి తీసుకుని రంగూన్ జైలుకి తరలించడంతో ఉద్యమం గతి తప్పింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయాడు. బ్రిటీషర్లు అప్పట్లో పైచేయి సాధించినా.. ఈ సిపాయిల తిరుగుబాటు మాత్రం స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసిన తొలి పోరాటంగా భారతీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

**ఆధునిక భారతదేశంలో పాండేను హీరోగా విస్తృతంగా పరిగణిస్తారు. ఆయనను గౌరవించటానికి 1984 సంవత్సరంలో భారత ప్రభుత్వం తపాలా బిళ్ళను జారీ చేసింది.**

**హిందీ చిత్రం 'మంగల్ పాండే: ది రైజింగ్' మరియు 2005 లో 'ది రోటీ తిరుగుబాటు' అనే రంగస్థల నాటకంతో సహా అనేక సినిమాలు మరియు రంగస్థల నాటకాలు అతని జీవితంపై ఆధారపడి ఉన్నాయి.**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## మానసిక ఆరోగ్య ప్రదాత

# సంగీతమే !

**(29 మార్చి "ప్రపంచ పియానో దినం" సందర్భంగా)**

అన్ని సంగీత వాయిద్యాల్లో రారాజుగా పియానోకు పేరుంది. గ్రెగోరియన్ క్యాలండర్‌లో 88వ రోజు, అనగా మార్చి 29న (పియానో వాయిద్యానికి 88 కీస్ ఉన్న కారణంగా) "ప్రపంచ పియానో దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అన్ని వయస్సుల పినానో ప్రేమికులు, పియానో అభిమానుల ముందు పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రోజున పియానో వాయించడం ఒక ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 2015లో నిల్స్ ఫ్రామ్ చొరవతో ప్రపంచ పియానో దినం పాటించడం ప్రారంభమైంది.

పియానో ప్రయోజనాలు:

1700 ఏడాదిలో బార్టొలోమియో క్రిస్టొఫోరీ కనుగొన్న పియానో కాలక్రమం తన ఆకారాన్ని మార్చుకుంటూ నేడు ఈ రూపంలోకి వచ్చింది. ఆనందం, వినోదం పంచడానికి పియానో వాయిద్యం వినియోగపడుతున్నది. పియానో వాయించడం లేదా పియానో వినడం వలన జ్ఞాపక శక్తి పెరగడం, చేతులు-నేత్రాల మధ్య సమన్వయం మెరుగుపడడం, మానసిక ఆందోళన లేదా ఉద్రేకం తగ్గడం జరుగుతుంది.

ప్రపంచ పియానో దినం రోజున ప్రముఖ పియానో వాయిద్యకారులు ఉచితంగా పియానో వాయిస్తూ సంగీతాభిమానులకు వీనుల విందు చేస్తారు. పియానో వాయిద్యానికి తోడుగా సంపోజర్స్, పెర్ఫామర్స్, పియానో ప్రేమికులు, ట్యూనర్స్, బిల్డర్స్ సమన్వయంతో సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ప్రపంచ పియానో దినం రోజున పియానో నేర్చుకోవడం మొదలు పెట్టడం, పియానో టీచర్స్‌ను సన్మానించడం లేదా కృతజ్ఞతలు చెప్పడం, బహిరంగ ప్రదేశాల్లో వాయించడం, పియానో సంగీత ప్రదర్శనలకు హాజరుకావడం, ఆన్‌లైన్‌లో పియానో సంగీతాన్ని ఆస్వాదించడం లాంటివి చేయవచ్చు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ



**వనపర్తి ప్రతినిధి, మార్చి 28 (నినాదం న్యూస్):** పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కిట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ షాష చెప్పారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా 250 మంది ముస్లిం మైనార్టీ మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు రాజారాం ప్రకాష్, సామాజిక సేవకులు డాక్టర్ పోచ రవీందర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షుడు ఎండి.సమి, జే.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఒకరు మృతి : మరొకరికి తీవ్రగాయాలు



**ఎల్కతుర్తి, నినాదం న్యూస్ :** లారీ ఢీకొని యువతులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని శాంతినగర్ గ్రామ శివారులో వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన కీర్తి, చందన, గ్రోమోర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఉద్యోగం నిమిత్తం కేశపట్నం మండలం వెళ్లి తిరిగి వస్తుండగా, గుజరాత్ నుండి విజయవాడ వెళ్తున్న లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో కీర్తి చందనకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనం ద్వారా ఎంజిఎం ఆసుపత్రికితరలించగా చికిత్స పొందుతూ కీర్తి మృతి చెందినట్లు ఆయన తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

## కాంటలకు సీలు



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 28(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తూనికల కొలతల అధికారులు మండలంలోని 50 రేషన్ షాప్ డీలర్ కాంటాలకు తూకాలు సరిచేసి సీలు వేయడం జరిగింది... ఏప్రిల్ నెల నుండి రేషన్ కార్డ్ దారులకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది... ఈ కార్యక్రమంలో మరిపెడ మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు...

## బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిక

**వనపర్తి ప్రతినిధి, మార్చి 28 (నినాదం న్యూస్) :**



బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు పుష్పక్ యాదవ్, మాజీ వార్డు అధ్యక్షుడు బాలరాజు సాగర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు బిజెపిలో చేరారు. శుక్రవారం జిల్లా బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పార్టీలో చేరిన యుగేందర్ సాగర్, స్వామి సాగర్, చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చందు, చిన్నరవి, గోపాలకృష్ణ, శివ సాగర్, వెంకటేష్ లకు బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి పోలీసు లాఠీ దెబ్బలు తిని, పలు కేసుల్లో కోర్టుల చుట్టూ తిరిగిన పుష్పక్ యాదవ్ కుటుంబ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరడం సంతోషకరమని అన్నారు. ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న సందర్భంగా బిజెపిలో చేరుతున్నట్లు, రామన్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ పై బిజెపి జండా ఎగరవేస్తామని పుష్పక్ యాదవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సబిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్, అక్కల రామన్ గౌడ్, తిరుమలేష్ ఉన్నారు.

## అసంపూర్తిగా హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం

### -అదనంగా రూ.5 లక్షలు మంజూరైతేనే పనులు పూర్తి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 28 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని తలపించింది. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లా గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ మంజూరు చేశారు. ఈ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి 15 ఫైనాన్స్ క్రింద హెల్త్ డిపార్ట్మెంట్ నుండి రూ.20 లక్షలు మంజూరు అయ్యాయి. హెల్త్ సబ్ సెంటర్ పనులు ప్రారంభమై ఆరు నెలలు అయినా పనులు పూర్తి కాలేదు ఇంకా అసంపూర్తిగా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. అదనంగా రూ.5 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు అయితేనే మిగిలిపోయిన పనులు పూర్తి కావడానికి అవకాశం ఉంది. నిధులు మంజూరు కాకుంటే హెల్త్ సబ్ సెంటర్ భవనం నిర్మాణం పనులు అసంపూర్తిగా మిగిలిపోనున్నాయి. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సబ్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం సంతోషించదగ్గ విషయమే.. కానీ హెల్త్ సెంటర్లకు సరిపడా నిధులు మంజూరు చేస్తే ప్రజల లక్ష్యం నెరవేరడంతో పాటు ప్రజల ఆరోగ్యాలను కాపాడే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్ ను వివరణ కోరగా భవనం పనులు నాణ్యవంతంగానే జరుగుతున్నాయని చెప్పారు.

## ఇఫ్తార్ విందుతో మతసామరస్యం వెల్లి విరుస్తుంది



**మంగపేట, మార్చి 28 (నినాదం న్యూస్ ):** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో మతసామరస్యం వెల్లి విరుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కుమారుడు, యూత్ కాంగ్రేస్ రాష్ట్ర నాయకులు ధన సరి సూర్య అన్నారు. గురువారం సాయంత్రం మండలానికి వచ్చిన సూర్య కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు టీ.వి హిదాయాతుల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్య ముస్లిం సోదరులకు పళ్ళు పంచడంతోపాటు వారి నుండి పండ్లను స్వీకరించి తిన్నారు. ఒకరికొకరు అలైబలై చెప్పుకున్నారు. అనంతరం సూర్య మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే భేదభావం ఇఫ్తార్ విందులో ఉండదని మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైల జయరాం రెడ్డి, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , అయ్యోరి యానయ్య, కర్రీ నాగేంద్రబాబు, సయ్యద్ హుస్సేన్, ఇస్సర్ ఖాన్ ఖాళీద్, మజీద్ కమిటీ సభ్యులు ఖలీల్ ఖరీం ఇజాజ్ పాషా సయ్యద్ హుస్సేన్ మహబూబ్ ఖాన్ సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

### • టీ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట, మార్చి 28(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు,నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.నర్సంపేట పట్టణం లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యులు రామానంద్ మాట్లాడారు.40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో వ్యయ ప్రయాసాలు, ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఘనత ఎమ్మెల్యే దొంతికే దక్కుతుందన్నారు.నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి, సొసైటీ చైర్మన్, డిసిసిబి చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశాడన్నారు.పిసిసి సభ్యులు, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచాడన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ, చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించాడాన్నారు. పార్టీ టికెట్ కేటాయించకున్నా,కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని వివరించారు.2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని పేర్కొన్నారు.2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని,ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపు జిలానిలుగా, టిఆర్ఎస్ పార్టీలో పిరాయింపులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య,మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే మాధవరెడ్డిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ, మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకుడన్నారు.దొంతి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు.2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని పేర్కొన్నారు.దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం జరిగింధన్నారు.వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకున కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని రామానంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అన్నదానం



**వరంగల్ మార్చి 28 ( నినాదం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన " శ్రావణి - మహేందర్ " దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ నందు లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రావణి - మహేందర్, ప్రవళిక, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన

## బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్‌కుమార్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 28 (నినాదం న్యూస్) :** రంజాన్ పర్వదినం సందర్భంగా గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలోని ముస్లిం సోదరులకు పెద్దలకు, యువకులకు శుక్రవారం స్థానిక మజీద్ లో పండ్లు ఇచ్చి అనంతరం తన స్వగృహంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## అధికారికంగా శ్రీ విశ్వ వసు నామ ఉగాది వేడుకలు

### -ముఖ్య కార్యదర్శి దుద్దిల్ల శైలజ

**హైదరాబాద్** మార్చి 30 న ఉ.10 గంటలకు రవీంద్రభారతిలో "శ్రీ విశ్వావసు" నామ ఉగాది వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నది.శుక్రవారం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి దుద్దిల్ల శైలజ రామయ్యర్ చర్చించారు.ఎన్నికల సంఘం జారీ చేసిన అనుమతి, నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రేవంత్ రెడ్డి, శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.

## విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి

### -ఘనంగా అల్ఫోర్స్‌లో వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల, మార్చి 28 (నినాదం న్యూస్):** విద్యార్థులు విద్యలో రాణించడానికి తగిన ప్రోత్సాహకాలు అందించి వారిని అగ్రగామిగా నిలిపే బాధ్యతను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయుతనివ్వాలని జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలు అన్నారు. జగిత్యాలలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో ఎలిగెన్స్ పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విధేయత, ఆప్యాయత, ప్రేమ అనురాగాలను పెంపొందించుకోవాలని, పాఠశాలలో క్రమశిక్షణతో పాటిస్తూ విద్యను నేర్చుకోవాలని సూచిస్తూ ఉపాధ్యాయులు బోధించిన విధానాలను క్రమం తప్పకుండా పాటించినట్లయితే తప్పనిసరిగా విజేతలుగా మారతారన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో ఆప్యాయతతో మెదలుతూ వారిలో దాగివున్న ప్రతిభను ఉపాధ్యాయులతో కలిసి వెలికితీయడానికి కృషి చేయాలన్నారు. నేడు ప్రపంచంలో అనేక సాంకేతిక మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసి సమాజాభివృద్ధికి చేయూత అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో అమలు పరుస్తున్న వివిధ విద్యా విధానాలు మరియు ప్రోత్సాహకాలు అందించే ప్రక్రియ చాలా విశిష్టమైనదని, ఇతర విద్యా సంస్థలకు చాలా ఆదర్శనీయమని డా.వి. నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ ఎనలేని కృషి చేస్తున్నదని, పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందించడంతో పాటు చదువు కావలసిన వనరులను అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ అందజేస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ ఆప్స్ కు దూరంగా ఉండి చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి విజేతలుగా ఉండి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డమీద బహుజన రాజ్యం స్థాపిద్దాం

### -ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర



**హైదరాబాద్ మార్చి 28 ( నినాదం న్యూస్ ) :**తెలంగాణ గడ్డమీద బహుజన రాజ్యం స్థాపిద్దాం అని సామాజిక తత్వవేత్త ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపునిచ్చారు. డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ పర్యావరణవేత్త బహుజన ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి.ఎస్.పి పార్టీ తెలంగాణ రాష్ట్రం సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు దాగిల్ల దయానందరావు అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ సిహెచ్ భద్ర , సంస్థ సలహాదారులు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో బహుజనవాదం ఒక అగ్నిపర్వతంలాగా బద్దలు కొడుతూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కీలక సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం మాన్యశ్రీ కాన్షిరామ్ ఈ దేశంలో ఎవరూ చేయలేనని త్యాగాలు చేసి బహుజన సమాజాన్ని తన కుటుంబం గా భావించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడు ఆశయాలతో మన బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి ఆశయాలను గత 30 సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తూ ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకొని దయానందరావు ఉన్నారని కొనియాడారు. ఈరోజు చాలామంది డబ్బు కోసం పదవుల కోసం కులం కోసం మతం కోసం సిద్ధాంతాలు తుంగలో తొక్కి పుటకు వేషం రోజుకో పార్టీల తిరుగుతున్న ఈ తరుణంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో తెలుగు రాష్ట్రాలలో బహుజన రాజ్యం రావాలని ముఖ్యంగా బీసీలు ముఖ్యమంత్రి పీఠం ఆదేశించాలని బి.ఎస్.పి పార్టీ జెండా మోస్తూ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత గొప్ప నాయకుడు దయానందరావు అని అన్నారు. దయానందరావు అంబేద్కర్ సిద్ధాంతాలను నూటికి నూరు శాతం పాటిస్తూ తన ఇద్దరు పిల్లలు చనిపోయిన కూడా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం బహుజన రాజ్య స్థాపన కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా జీవితంలో ఎన్నో త్యాగాలు చేసి ఒకటే జీవితం ఒకటే పార్టీ ఒకటే జెండా ఒకటే సిద్ధాంతం అది బహుజన రాజ్యం సిద్ధాంతమని నమ్మిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏ ప్రలోభాలకు లొంగనివాడు ఇటువంటి గొప్ప నాయకున్ని సన్మానించుకోవడం అంటే యావత్ బహుజన సమాజాన్ని సన్మానించడమేనన్నారు. ఈ సందర్భంగా భద్ర దయానందరావుని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ గా నియమితులైన దయానందరావు మాట్లాడుతూ నేను ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందు తీసుకెళ్లడానికే పని చేస్తాను తప్ప నా వ్యక్తిగత ఎజెండా కోసం జెండా కోసం పని చేయనన్నారు. కులం మతం ప్రాంతంతో సంబంధం లేకుండా మహనీయుల ఆశయాల కోసం మహనీయుల సిద్ధాంతాల కోసం ఈ జీవితాన్ని అంకితం అన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మునుపెన్నడూ లేని విధంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని మహనీయుడు భరతమాత ముద్దుబిడ్డ మన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరామ్ ఎన్నో అద్భుతమైన ప్రయత్నాలు ప్రయోగాలు చేశారన్నారు. ఆనాడు ఉన్నటువంటి నాయకుల స్వార్థానికి మన బహుజన రాజ్యం రాకుండా బలైపోయింది కానీ భవిష్యత్తులో దానిని తప్పకుండా సరిదిద్దుతాం ముఖ్యంగా భద్ర వంటి బహుజన ఉద్యమకారులను కలుపుకొని తెలుగు రాష్ట్రాలలో ఒక ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతను మహిళలను బీసీలను ఎస్సీలను ఎస్సీలను అగ్రవర్ణ పేదలకు దామాషా ప్రకారంగా టికెట్లు కేటాయిస్తాను వారి గెలుపు కోసం ఈ రోజు నుంచే ప్రయత్నం చేస్తాం కాన్సిరాం చెప్పిన బాటలో బెహన్జి కుమారి మాయావతి ఆశయాలను నెరవేర్చడానికి నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థలు నేను కార్యవర్గ సభ్యుడిగా ఉండడం భవిష్యత్తులో బహుజన రాజ్యాన్ని పర్యావరణ ఉద్యమాన్ని సమానంగా తీసుకుని వెళ్తానని బహుశా అంతా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు చేయడం కోసం మంచి నీరు మంచి గాలి మంచి భూమి మంచి ఆహారం కోసం మంచి ఆరోగ్యం కోసం మన ప్రపంచ పర్యావరణ చేస్తున్న అన్ని కార్యక్రమాలలో నా బహుజన జాతి ముందు వాసులు నిలుపుతానన్నారు. ఈరోజు ఈ దేశ సంపదని అగ్రవర్ణాల దోచుకుంటే పర్యావరణ కాలుష్యానికి బలైపోతుంది. నా బహుజన కుటుంబం వారందరినీ మేల్కొల్పి గ్రీన్ విప్లవం నీల్ విప్లవం కలిసి పనిచేస్తూ భవిష్యత్తులో యువత పెద్ద ఎత్తున బిఎస్పి లోకి రావాలి తెలంగాణ గడ్డమీద మన బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొని దయానందరావు ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు నిఖిల్ రిజ్వాన్ శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టు లక్ష్మీనారాయణ రాజేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# కాపాడపోయాడు ... ప్రాణం వదిలాడు



**మల్యాల ,మార్చి 28 (నినాదం న్యూస్):** జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి లోని పంచముఖ హనుమాన్ దేవస్థానం ముందు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో మధుర నరేష్ అనే వ్యక్తి రోడ్డుపై పడి ఉండడం వలన వెనకాల వస్తున్న మల్యాల మండలం గొర్రెగుండం గ్రామానికి చెందిన వ్యక్తి వంశీధర్ రావు తను రోడ్డుపై ఉన్న వ్యక్తి కాపాడబోయే ప్రయత్నంలో పల్లెపు రాజేష్ అనే వాహనదారుడు అదే దారిలో అతివేగంగా వంశీధర్ రావు ను ఢీ కొనడంతో రోడ్డుపై పడిపోయినాడు. అంతేకాకుండా పల్లె రాజేష్, అతని వదిన చెట్లపొదల్లో పడిపోయారు బాధితులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వంశీధర్ రావు చనిపోవడం జరిగిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్సై నరేష్ వివరించారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా




**మంథని మార్చి 28(నినాదం న్యూస్):** మంథని మండలం బట్టుపల్లి సమీపంలో సివిల్ సప్లయర్, మంథని ఎస్సై డి. రమేష్ సిబ్బందిఆధ్వర్యంలో శుక్రవారం అక్రమంగా రవాణా చేస్తున్న దాదాపు12 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు.బట్టుపల్లీ గ్రామ శివారు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా ఎటు వంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న 12 క్వింటాళ్ళు,23 ప్లాస్టిక్ సంచులు %ు ూ 11బఓ% 0965 టాటా ట్రాలీ లో తరలి స్తుండాగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా బియ్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఘనంగా పదవి విరమణ వీడ్కోలు



**మంథని టౌన్ మార్చి 28 (నినాదం న్యూస్) :** ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి సేవలు అమోఘమైనవి మంథని మండల పంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ అధ్యక్షతన ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందచారి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఖానాపూర్ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ రమేష్ బాబు, మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఖానాపూర్ గ్రామ కారోబార్ అమ్మకుంటి శ్రీధర్, మల్టీపర్పస్ వర్కర్ ఆరెల్లి రిషి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గాడిబాయి శివాలయాన్ని పునరుద్ధరించండి

## మధుసూధన్ యాదవ్ మాజీ కౌన్సిలర్



**కొడంగల్, మార్చి 28 (నినాదం న్యూస్):** కోడంగల్ పట్టణంలోని అతిపురాతనమైన గాడి భావి శివాలయాన్ని పునరుద్ధరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కొడంగల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.చాణక్యుల కాలంలో నిర్మాణం జరిగిన ఈ ఆలయం పక్కనే ఉన్న గాడి బావి ని పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చూపాలని ఆయన అన్నారు. పక్కనే ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని ముమ్మరంగా పనులు కొనసాగించి,త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గాడిబాయి శివాలయం నుంచి తెలంగ్ వాడ మీదుగా గౌరారం రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసి, సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

- మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్):** లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ , కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని , ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటా యన్నారు. ఈ సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం బిజెపి సత్యాగ్రహ దీక్ష

- రైతు బోనస్‌ను బోగస్ ప్రక్రియగా మార్చారు.
- రైతు దీక్షలో బిజెపి నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్)** రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని , రైతు రుణమాఫీ , ఫసల్ బీమా యోజన అమలు , రైతు భరోసా , అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి దీక్షా కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి , ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణ మాఫీ చేయలేదన 70% మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణ మాఫీ జరిగిందో తెలియజేయాలని, ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి , కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర నాయకులు బాస సత్య నారాయణ, గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయిన పల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి ,ఎర్రబెల్లి సంపత్ రావు , బొం తల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి, చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్ , కటకం లోకేష్ , ఏన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు జంగాలపల్లి కుమార్, కన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూరు, మార్చి 28 (నినాదం న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం చెల్లాయిపేట, సుందరశాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, పొక్కూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌లతో కలిసి సందర్శిం చారు. వంటశాల, భోజనశాల, ు ్దులు, హాజరు రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలిం చారు. ఈసందర్భంగజిల్లా కలెక్టర్ మాట్లా డుతూ నూతన మెనూ ప్రకారం విద్యార్థులకుు ్కా లంలోపౌష్టికాహారం,శుద్ధమైనత్రాగునీటిని అందించాలని,వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెల్లాయిపేట ప్రాథమికపాఠశాలకుమంజూరైనప్రహరీగోడపనులుపూర్తిచేసేవిధంగానిరంతరంపర్యవేక్షించాలనితెలిపారు.అభివృద్ధిపనులకుసంబంధించిన నిధులు విడుదల చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచిం చారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగాచర్యలు చేపట్టాలని, మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థుల తల్లిదండ్రు లతో మాట్లాడి ప్రతి రోజుపాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికా ులు, పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానించడం సిగ్గుచేటు

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, మార్చి 28 (నినాదం న్యూస్):** డివిజన్ ఇంచార్జ్ బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ బస్ స్టాప్ దగ్గర గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫ హీమ్ స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాతలను అవమాన పరుస్తుందని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే కొరకు రాహుల్ గాంధీ ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా శ్రీకారం చుట్టాలని వారి బాటలో ప్రజలకు తెలియపరిచే విధంగా కార్యక్రమంలో నిర్వహించాలని కార్యకర్తల పేర్కొన్నారు. భరత్ నగర్ లో గల అంగన్వాడీ కేంద్రంలో సరైన వసతులు లేక విద్యుత్ సరఫరా లేక పిల్లలు నాన అవస్థలు చూసి అధికారులతో స్వయంగా మాట్లాడి విద్యుత్తు సరఫరా జరిగే విధంగా చూడాలని స్థానికులను కోరారు. అంగన్వాడీ కేంద్రంలో తగిన ఏర్పాట్లు చూసే దాతలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, సీఎల్ యాదగిరి, కృష్ణ గౌడ్, భాస్కర్, మల్లెల శివ, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మల్లికార్జున్, వెంకటేష్ గౌడ్, కేబుల్ శేఖర్, శకుంతల నాయుడు, కవిత, లక్ష్మి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోర్బోలి భాష పై శాసనసభలో తీర్మానం అభినందనీయం



**కొడంగల్, మార్చి 28 (నినాదం న్యూస్):** బంజారాలు, లంబాడాల మాతృభాష గోర్బోలి ని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ శాసనసభలో తీర్మానం ఆమోదించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి లంబాడ గిరిజనులు బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు లంబాడీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు బంజారా భవన నిర్మాణం గానీ, గోర్బోలి భాష పై తీర్మానం చేసి ఆమోదిస్తూ గిరిజనులను అక్కున చేర్చుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, మోతే నాయక్, సంతోష్ నాయక్, కిషన్ నాయక్, సూర్య ప్రకాష్, కిష్టప్ప, రాజు నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై గొట్టిముక్కుల పంజా

- మట్టిదందాపై విజిలెన్స్ విచారణ
- కొత్తపల్లిలో మట్టికుప్పల సీజ్



**పెద్దపల్లి మార్చ్ 28(నినాదం):**జిల్లాలో అక్రమ మట్టిదాందాపై గొట్టేముక్కుల సురేష్ రెడ్డి పంజా పడ్డది.గతంలో అక్రమంగా తరలిస్తున్న సీజ్ చేసిన మట్టిని ప్రభుత్వానికి జరిమానా చెల్లించకుండా తరలిస్తున్నారని, ఆధారాలతో సహా బయటపెట్టారు.ఇందులో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఒక గిర్దావర్ హస్తం ఉందని మీడియా ముందు గర్జించారు.సురేష్ రెడ్డి చర్యతో సంభందిత అధికారుల్లో వణుకు మొదలైంది. ఆదిలోనే సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు.విజిలెన్స్ అధికారుల బృందం శుక్రవారం కొత్తపల్లికి చేరుకొని మట్టిని సీజ్ చేయడం సంచలనంగా మారింది. గొట్టేముక్కుల చొరవ అక్రమార్కులకు శరాఘాతం కాగా, అధికారులకు తమ అధికారాలను గుర్తు చేసినట్లు అయ్యింది. అంతే కాకుండా అప్పుల్లో ఉన్నా ప్రభుత్వానికి దాదాపు రూ. 40లక్షల ఆదాయం సమకూరనుంది.సురేష్ రెడ్డి తీసుకున్న కార్యాచరణ పట్ల జిల్లాకు చెందిన మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# గోర్ బోలి భాషను '8వ షెడ్యూల్'లో చేర్చాలి



**మహేశ్వరం, మార్చి 28 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి, భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్పించాలని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను అధికార భాషగా గుర్తించి, భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ భారత్ గోర్ బంజారా సేవ సమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 15 కోట్ల బంజారాలు మాట్లాడే భాషా గోర్ బోలి భాషాను అధికార భాషగా గుర్తించి, భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని జూపల్లి కృష్ణరావు అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టారని, గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆమోదించడాన్ని హర్షం వ్యక్తంచేస్తూ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి




**సుల్తానాబాద్, మార్చి 28 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపరెడ్డిని ఎన్నుకున్నారు. శుక్రవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని బార్ అసోసియే షన్ కార్యాల యంలో ఎన్నికలు నిర్వహించగా, అ ధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యద ర్శిగా బోయిని భూమయ్య, ఉపాధ్యక్షులుగా అవు నూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సం తోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బొబ్బి లి శ్యాం, లైబ్రరీ కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్, మ హిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజ నేయులు, ఆలూరి శ్రీనివాస రావు, ఆకారపు స ర్వోత్తమ్ రెడ్డి, టీకే సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, ఆరెల్లి రాము, వంగల యుగేందర్ రెడ్డి, రుద్రారపు నరసయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రా రపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవే క్షణ లో ఎన్నికలు నిర్వహించారు.

# సుక రీచ్‌ల పరిశీలన



**చెన్నూర్ మార్చి 28 (నినాదం న్యూస్):** కోటపల్లి మండలం ఎర్రాయిపేట, కొల్లూరు లోని ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మరియు డీసీపీ భాస్కర్ ఏసిపి వెంకటేశ్వర్లు రూరల్ సీఐ రవీందర్ పరిశీలించారు.ఇతర జిల్లా తో పోల్చుకుంటే లోడింగ్ సామర్థ్యం తక్కువగా ఉందని కాంట్రాక్టర్ మరియు టీజిఎండిసి అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.లోడింగ్ కెపాసిటీని 200 లారీలకు పెంచాలని సదరు కాంట్రాక్టర్ ని మరియు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..గత మూడు రోజులుగా పెద్ద ఎత్తున వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్లపై లారీ లను పార్కింగ్ చేయరాదని రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఏదైనా ప్రమాదం సంభవిస్తే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తామని ట్రాఫిక్ జామ్ అయితే వెంటనే క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు హైదరాబాద్ లాంటి ప్రాంతాలలో ఇసుకకు మంచి డిమాండ్ ఉండడం తో ఇసుక రీచ్ ల ద్వారా జిల్లా నుంచి ప్రభుత్వానికి మంచిర్యాల జిల్లా నుంచి ఎక్కువ రెవెన్యూ ఇచ్చే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు..

మ్యాన్ పవర్ ని పెంచి లోడింగ్ కెపాసిటిని కూడా పెంచాలని ఆదేశించారు లోడింగ్ శాతం పెంచకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని హెచ్చరించిన జిల్లా కలెక్టర్.

# పేదల భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిల్మ్ సిటీ యజమాన్యంపై చర్య తీసుకోవాలి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి




**ఖమ్మం,మార్చి 28( నినాదం న్యూస్):** పేదల ఇండ్ల స్థలాలను భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూములు పరిశీలించటానికి పేదల పక్షాన వెళ్లి పోరాట నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టులు ఖండించాలని ఈరోజు సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం ఫిష్ బొమ్మ దగ్గర నిరసన నిర్వహించడం జరిగింది అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ

రామోజీ ఫిల్మ్ సిటీ పరిధిలోని 360 ఎకరాల్లో 870 కుటుంబాలకు పేదలకు గత ప్రభుత్వం పట్టలిచ్చారు. ఆభూమి దగ్గరికి పేదలను పోనీయకుండా అడ్డంగా గోడ కట్టిన రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యం చర్యలను ఖండిస్తూ పట్టా లున్న పేదలు ప్రతిఘటించి చేస్తున్న పోరాటానికి అండగా వెళ్లిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నీ స్థానిక పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.పట్టా బూములున్న పేదలకు ధనవంతులకు( రామోజీ ఫిల్మ్ సిటీ యజమాని ) మధ్య జరుగుతున్న ఈ పోరులో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి పక్షాన ఉండాలనుకుంటున్నదో స్పష్టం చేయాలని ఈ సందర్భంగా చేసిన ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులు ,వారి భూమి దగ్గరికి పోనీయకుండా అడ్డుకుంటున్న రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యాన్ని నిలువరించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు డివిజన్ కమిటీ సభ్యులు ఎస్ కే హిమం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు, కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు యర్రా మల్లికార్జున్ త్రీ కమిటీ సభ్యులు వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, ఎస్కే మస్తాన్ ఎస్కే అమీనా ,జి పున్నయ్య, బండారు సునీత , మీనాల మల్లికార్జున్, హెచ్ పీరయ్య ఆంటోనీ సోమనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం



**మహేశ్వరం మార్చి 28 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్పుల లక్పతి నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జర్పుల లక్పతి నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బంజారాల (గోర్ బోలి) భాషను ఎనిమిదో షెడ్యూల్లో గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమ నాయక్, %ణజజ% జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్,%ణజజ% అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ్య నాయక్, సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అమంగల్ మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్,హీరా నాయక్,రాజు నాయక్,అశోక్,యాదయ్య,లక్ష్మయ్య, రాజేందర్, ఇమ్రాన్,శేఖర్,శ్రీను,సక్రు,సత్యం,నాయకులు,యువకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# అవగాహన కల్పించని అధికారులు... అయోమయంలో నిరుద్యోగులు

- రాజీవ్ యువ వికాస్ పథకంలో అభ్యర్థులు గందరగోళం...
- ఆన్లైన్ దరఖాస్తు కే పరిమితమైన నిరుద్యోగులు
- దరఖాస్తు అనంతరం కార్యాలయంలో అందజేయని పత్రాలు
- కార్యాలయంలో ఇవ్వకుంటే పరిగణలోకి తీసుకోమంటూ తేల్చి చెబుతున్న అధికారులు

**కోదాడ,మార్చి 28(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి గ్రామీణ ప్రాంతాల నుండి అనేకమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. మీసేవ కేంద్రాలు లేదా ఆన్లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదించడంతో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ చెందిన నిరుద్యోగులు ఈ పథకానికి వివిధ కేటగిరీలలో అప్లై చేశారు. చాలా మంది మొబైల్ ఫోన్ల ద్వారా కూడా దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న పత్రాలను సంబంధిత మండలాలకు సంబంధించిన ఎంపీడీవో కార్యాలయంలో కుల ధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ ,ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలు జత చేసి అందజేయాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ విషయంలో మండలాలకు సంబంధించి ఎంపీడీవోలు కానీ, సంబంధిత కార్యాలయ సిబ్బంది గానీ అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు.




గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎక్కడ కూడా పథకానికి సంబంధించిన విధివిధానాలను నోటీస్ బోర్డులో పెట్టడం కానీ, చేయలేదు... గ్రామాలలో కార్యదర్శులు అడిగిన వారు కూడా పూర్తిస్థాయిలో నిరుద్యోగులకు సమాధానం చెప్పలేని పరిస్థితి. దీంతో చాలామంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వాటి పత్రాలను వారి దగ్గరే ఉంచుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అందజేయలేదు. ఎంపీడీవో కార్యాలయంలో అందజేసిన పత్రాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని అధికారులు తేల్చి చెప్తున్నారు. ఏప్రిల్ 5 వరకు మాత్రమే గడువు ఉంది. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో ఇదే పరిస్థితి నెలకొంది. మునగాల మండల కేంద్రం, కేవలం పదుల సంఖ్యలోనే దరఖాస్తు పత్రాలు వచ్చాయంటే చాలామందికి దరఖాస్తులు కార్యాలయంలో అందజేయడం లేదని స్పష్టంగా అర్థమవుతుంది. ఆదివారం, సోమవారం ప్రభుత్వ కార్యాలయాలకు ఉగాది, రంజాన్ పురస్కరించుకొని కార్యాలయాలకు సెలవు దినాలు ఉన్నాయి. దరఖాస్తు ముగింపు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో, ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి గ్రామాలలోని కార్యదర్శుల ద్వారా నిరుద్యోగులకు సమాచారం అందించి కార్యాలయాలలో దరఖాస్తులు అందజేసేలా చర్యలు తీసుకోవాలి.

## ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, మార్చి 28(నినాదం న్యూస్):** ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం అనంతగిరి మండల అభివృద్ధిలో భాగంగా అమీనాబాద్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5 లక్షల నిధులతో వారు నాయకులతో కలిసి సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభివృద్ధికి ఎక్కడా రాజీ పడడం లేదని,అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.పద్మావతి రెడ్డి నాయకత్వంలో అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,సీనియర్ నాయకులు దేగా కొండయ్య,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, అనంతగిరి పిఏసిఎస్ డైరెక్టర్ బోడేపూడి సత్యనారాయణ,అమీనాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు,పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ చిలకముడు శ్రీనివాసరావు,గ్రామ కార్యదర్శి,దస్తగిరి,సాదే కోటేశ్వరరావు,దేవపంగు కృష్ణ,బత్తిని రాజయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయలో సత్తా చాటిన శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు



**కోదాడ,మార్చి 28(నినాదం న్యూస్):** పట్టణంలోని శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు.శుక్రవారం ప్రతిభ చాటిన విద్యార్థులను శాలువా బొకేలతో అభినందించారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాలలో షేక్ జాస్మిన్ 6వ తరగతికి, సత్యసాయి పవన్ సాక్షాత్ 9వ తరగతికి సీటు సాధించారు అని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైతం నవోదయ సాధించి పెట్టిన ఏకైక సమస్త బాలాజీ అకాడమీ అని అన్నారు. బాలాజీ అకాడమీ స్థాపించి అనతి కాలంలోనే అనేక ర్యాంకులు నవోదయ సైనిక్ సాధించినట్లు తెలిపారు. సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేను మంత్రి పదవితో గౌరవించాలి

- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏకైక మహిళా ఎమ్మెల్యే
- ఎటువంటి అవినీతి మరకలేని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలి
- కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ/అనంతగిరి, మార్చి 27 (నినాదం న్యూస్):** ఏటువంటి అవినీతి మరక అంటని మహిళ నేత, పార్టీకి మూడు దఫాలుగా విస్తృతమైన సేవలను అందిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం రంప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి, రాజకీయాలకు వచ్చి పార్టీకి కష్ట కాలంలో వెన్నుగా ఉండి అధికారంలో లేకపోయినా కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడిన నేత పద్మావతి రెడ్డి అని కొనియాడారు. పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇస్తే జిల్లా మరింత అభివృద్ధి పథంలోకి దూసుకువెళ్తుం దని,.1962 నుండి నియోజకవర్గం ప్రజలు కోదాడ నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహి స్తున్న నేతలు ఎవరూ కూడా మంత్రి పదవి దక్కించుకోలేదని, తప్పనిసరిగా ఈసారి కాం గ్రెస్ అధిష్ఠానం కోదాడ నుంచి ప్రాతినిధ్య వహిస్తున్న పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి కోదాడ ప్రజల చిరకాల కల నెరవేర్చా లని కోరారు. మంత్రి పదవి ఇచ్చి మహిళ నేతకు సముచిత స్థానం కల్పించాలన్నారు.



## రైతులకు ఎంఆర్పి తరలికే ఎరువులను విక్రయించాలి: ఏడిఏ ఎల్లయ్య



**కోదాడ/అనంతగిరి, మార్చి 28(నినాదం న్యూస్):** అనంతగిరిమండల పరిధిలోని ఖానాపురం సహకార సంఘంను కోదాడ ఏడీఏ ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు.సహకార సంఘం తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్,సొసైటీ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట ఏఈఓ వినోద్ తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాలోత్ రాందాస్ నాయక్

**వైరా మార్చ్ 28 (నినాదం న్యూస్):** వైరా పట్టణం నందు స్థానిక మజీద్ లో ఉపవాస ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఉపవాసాలు (రంజాన్) మరియు ప్రార్థనలు ఇస్లాం మతంలో చాలా ముఖ్యమైనవి. ఈ నెలలో, ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం పాటిస్తారు, ఇది దైవిక అనుగ్రహం మరియు ఆత్మవిమర్శకు సహాయపడుతుంది.

రంజాన్ ఉపవాసాల విశిష్టత:భక్తి మరియు దైవిక అనుగ్రహం.రంజాన్ నెలలో ఉపవాసం పాటిస్తూ, ముస్లింలు దేవునికి మరింత దగ్గరవుతారు మరియు ఆయన అనుగ్రహం పొందుతారు. ఆత్మవిమర్శ మరియు పవిత్రత. ఉపవాసం ద్వారా, ముస్లింలు తమను తాము నియంత్రించుకోవడానికి, ఆత్మవిమర్శ చేసుకోవడానికి మరియు పాపాల నుండి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తారు.



దాతృత్వం మరియు సామాజిక బాధ్యత.

ఉపవాసం సమయంలో, ముస్లింలు పేదలకు సహాయం చేయడానికి మరియు సమాజంలో మంచి పనులు చేయడానికి ప్రోత్సహించబడతారు.

ప్రార్థన మరియు ధ్యానం

రంజాన్ నెలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు మరియు దేవునితో మరింత సమయం గడుపుతారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతా రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు,జైపాల్, రాంపూడి రోశయ్య, దొడ్డ పుల్లయ్య,బోళ్ళ గంగారావు,పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ కమిటీ పట్టణ,మండల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ,మార్చి 28(నినాదం న్యూస్):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలోపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపరింటెంట్ దశరథ, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం - తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం




**మహేశ్వరం, మార్చి 28 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఆమానగల్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం. లంబాడీల భాష సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ఎన్నో రోజులుగా పోరాటం చేస్తూనే ఉన్నది లంబాడీల భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమాన్ని నడిపిస్తూ ఉన్నది గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ చేర్చడం వల్ల బంజారా భాష గోర్ బోలి, వారి పండుగలు, సంస్కృతి, ఆటలు పాటలు, తీజ్ లాంటి వేడుకలు లంబాడీల చరిత్రలు లిఖించబడుతాయి ,వీడియో రూపంలో, ఆడియో రూపంలో వారి చరిత్రను సంస్కృతిని రక్షించుకోవడంతోపాటు కనుమరుగు కాకుండా కాపాడే అవసరం ఉంటది కావున భారత రాజ్యాంగంలో8వ షెడ్యూల్లో లంబాడీ భాషా చేర్చాలి అంటే 15 రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వన్ బై థర్డ్ మెజార్టీతో పార్లమెంట్లో అమోదం చేస్తే రాబోయే రోజుల్లో లంబాడీల చరిత్ర పాఠ్యపుస్తకాలు,వెలువడుతాయి లంబాడీల తండాలలో ప్రత్యేకంగా బంజారా భాష పాఠశాలను బోధిస్తారు, యూనివర్సిటీలలో ఒక డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఈ డిపార్ట్మెంట్లో పీహెచ్డీలు చేసుకోవడానికి వీలుంటుంది, ప్రతి కళాశాలలో సంస్కృతం ఒక సబ్జెక్టు ఉన్నట్టుగా బంజారా భాష కూడా ఒక సబ్జెక్టుగా ఏర్పాటు అవుతున్నది, భారతదేశంలోనే హిందీ తర్వాత అంత పెద్ద ఎత్తున మాట్లాడే బంజారా భాష గోర్ బోలి భాష ఉన్నది, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో బంజారా భాష గోర్‌బోలిని చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికిధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవాసంఘం అధ్యక్షులు హన్మనాయక్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ భీక్యా నాయక్, పెద్దలు అభిమానులు కార్యకర్తలు

## చిన్నారి సనైన ప్రియాను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ ల కూతురు సనైన ప్రియా ను ఆశీర్వదించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. శుక్రవారం ఇల్లంతకుంట మండలంలో ని బూజులూరు గ్రామంలో మాజీ ఎంపీపీ దంపతుల కూతురు సరైన క్రియ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధికా శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ వీణవంక మాజీ జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి వీణవంక పిఎసిఎస్ చైర్మన్ కే విజయభాస్కర్ రెడ్డి పలువురు టిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**ఆళ్లపల్లి, మార్చి 28 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ముస్లిము సోదరులకు శుక్రవారం మతసామరస్యానికి ప్రతీకగా గౌరిశెట్టి నాగ భూషణం, భారతమ్మ దంపతుల ఆధ్వర్యంలో రంజాన్ దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు, సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు


**మహేశ్వరం, మార్చి 28 ( నినాదం న్యూస్):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 .22 తేదీలలో శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు తెలిపారు.రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.వలస కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపెనీల యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి ఎక్కువ పని గంటలు చేస్తున్నారని ఏమాత్రం సేఫ్టీ లేకుండా వారితో పని చేయించి ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అంగవైకల్యం చెందిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే యాజమాన్యాలు గుత్తేదారులు కలిసి వారి సొంత గ్రామాలకు తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు.వలస కార్మికుల బ్రతుకులు దయనీయంగా ఉన్నాయని వారి సమస్యల మీద రాబోయే కాలంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు

లేబర్ అడ్డా దగ్గర మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళా కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లాలోని లేబర్ అడ్డల దగ్గర బాత్రూంలు నిర్మించాలని షెడ్డుల నిర్మాణాలు చేపట్టాలని అన్నపూర్ణ పథకం ద్వారా ఐదు రూపాయల భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే కాలంలో ప్రసంగతరంగా కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.రాష్ట్ర మహాసభల మొదటి రోజు ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శం షాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ర్యాలీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.



## బస్తీలలో నెలకొన్న నీటి ఎద్దడి పరిశీలించి పరిష్కరించండి

### జలమండలి బిజిఎంకు వినతిపత్రం అందజేసిన కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్, కళావతి నగర్, న్యూ షాపూర్ నగర్ బస్తీలలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జలమండలి డీజీఎం రాజుకు వినతి పత్రం అందజేశారు. బస్తీర్లలో నెలకొన్న తాగునీటి ఎద్దడి తీవ్రం కావడంతో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ లో నెలకొన్న సమస్యలపై మార్చి 7 నుండి 20 వరకు సర్వే నిర్వహించారు.ఈ సర్వేలో ప్రధానంగా సూరారం డివిజన్ లో షాపూర్ నగర్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్, మార్కండేయ నగర్, నెహ్రూ నగర్ తదితర బస్తీలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నదన్నారు. నెలకు వేల రూపాయలు ప్రైవేట్ ట్యాంకర్స్ కు చెల్లించవలసి వస్తుందని మంచినీటి విడుదలలో సమయపాలన పాటించడం లేదని కీల్కాం లక్ష్మణ్ డిజిఎం రాజు దృష్టికి తీసుకువచ్చారు. డివిజన్ లో ఉన్న కొన్ని బస్తీలలో కనీసం ట్యాంకర్ కూడా వచ్చే పరిస్థితి లేదని, మంచి నీళ్ల కోసం ప్రైవేటు డ్యూటీలు వదులుకొని ఎదురు చూడవలసి వస్తుందని అన్నారు. మంచినీటి రిజర్వాయర్ కు కూతవేటు దూరంలో ఉన్న బస్తీలలోనే ఈ సమస్య ఉంటే మిగతా బస్తీలలో ఎలా ఉందో అధికారులు ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయాలని కోరారు. మంచినీటి సమస్య ఈ బస్తీలలో పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనాలను సమీకరించి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీజీఎం రాజు కు అందజేసీ సమస్యను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, రావుల స్వాతి, మల్లారెడ్డి యాదవ రెడ్డి, కే శీను, కే సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం

### జెంసీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్

**జవహర్ నగర్ మార్చి 28 (నినాదం న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువత కు ఒక వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. శుక్రవారం నాడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్‌లో ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం కార్పొరేషన్ పరిధిలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యువత ఈ పథకాన్ని వీలైనంత త్వరగా మీసేవ సెంటర్లలోకి వెళ్లి అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు వరం లాంటిదని ఏప్రిల్ 5వ తేదీ లోపల ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.



## మత్తు మాదక ద్రవ్యాలపై కుషాయిగూడ పోలీస్

### సాయి సుధీర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి మార్చి28,(నినాదం న్యూస్):** కాప్రా కుషాయిగూడ పోలీస్ సిబ్బంది, యాంటీ డ్రగ్ సోల్జర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ సహకారంతో, ఈసీఐఎల్ లోని సాయి సుధీర్ డిగ్రీ పీజీ కాలేజీలో డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు, సైబర్ నేరాల బారిన పడితే వచ్చే ఆర్థిక సమస్యలు , చట్టపరమైన పరిణామాలు, వాటి ప్రభావాలు, నివారణ చర్యల గురించి అధికారులు వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని, వాటికి సంబంధించిన తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వ్యక్తులను సమాజం నుంచి వేరుచేయకుండా, వారికి మానసిక భరోసా కల్పించి పునరావాసం కల్పించాలని సందేశం అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ రాజు, యాంటీ నార్కోటిక్స్ సోల్జర్స్ సురేష్, మోహన్, ముక్కంటి, శ్రీశైలం, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ

- తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్)** : మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన



బరువు ఉండడం వంటి అంశాలను

తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టీఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబిత కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

## వారసంత వేలానికి అనూహ్య ధర



**వెల్గటూర్, మార్చి28 (నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహించే వార సంత వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియకు గతంలో ఎన్నడూ లేనంతగా అనూహ్య ధర పలికింది. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వారసంత వేలానికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఎనిమిది మంది వేలంలో పాల్గొనగా వేలంలో పోటా పోటీగా సాగిన నేపథ్యంలో రెండు లక్షల యాభై వేల రూపాయలకు వెల్గటూర్ కి చెందిన గాజుల చంద్రయ్య టెండర్ దక్కించుకున్నారు. జూపాక కిరణ్, గాజుల చంద్రయ్య వేలం పాటలో పోటా పోటీగా పాల్గొన్నారు. గతంలో లక్షా నలభై వేల రూపాయలకు పాడిన వేలం పాట నేడు లక్షా పది వెలు పెరగడం విశేషం. వార సంత వేలానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు గ్రామ పంచాయితీకి టెండర్ వేసారు. వేలంలో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి శేఖర్, ఎంపీడీవో వేంకటేశ్వర రావు, కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది పంబాల సతీష్, లకుమల్ల సాయి పాల్గొన్నారు.

### జయంతి ఏర్పాట్లపై పర్యవేక్షించిన

## అదనపు కలెక్టర్ బీఎస్ లతా



**మల్యాల, మార్చి 28 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో ఏప్రిల్ 11 నుండి మూడు రోజులపాటు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల పనులను ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆర్డీ ఓ మధుసూదన్ ,తాసిల్దార్ మునీందర్ ,పర్యవేక్షకులు సునీల్ ,ఆర్ ఐ తిరుపతి, తదితరులు ఉన్నారు.

# బోనమెత్తిన కోరపల్లి యాదవ కులస్తులు

- భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి పూజలు

**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్):** ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పోచమ్మ తల్లి బోనాల పండుగను కోరపల్లి యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బోనాల సందర్భంగా ప్రతి ఇంటి గడప నుండి పోచమ్మ తల్లి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ వందలాది మంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండడంతో పాటు పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళల నృత్యాలు డప్పు చప్పుల మధ్య డిజె సాంగ్ లతో నృత్యాలు చేస్తూ గ్రామంలో నడిబొడ్డున కొలువుదీరిన భూలక్ష్మి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకుని పోచమ్మ తల్లికి



బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యాదవ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ తల్లి బోనాలకు కుటుంబ సభ్యులందరూ తరలిరావడంతో పండుగ వాతావరణం కనబడ్డిది.

## గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్



**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్) :** శాతవాహన యూనివ ర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందం కి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి. హెచ్డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం
- మార్కెట్ కార్మికులకు లైసెన్సులు జారీ

**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే కార్మికులకు రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల ఆదేశాల మేరకు హమాలీ తాడ్వాయి కార్మికులకు లైసెన్సులను జారీ చేసిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలి దాడువాయి కార్మికులకు వారికి సంబంధించిన లైసెన్సుల విషయంలో పాలకవర్గం లేక కొద్ది రోజులుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన వారు కార్మికులకు తక్షణమే



లైసెన్సులు జారి చేయవల సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను చేతుల మీదుగా కార్మికులకు లైసెన్సులను అందజేసినారు. కార్మికులు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఘనంగా సత్కరించి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే రైతు సోదరుల శ్రేయస్సు కోసం కార్మిక సోదరుల కోసం బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని రైతు సోదరులకు కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా, హమాలి దాడువై సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రావు కార్మికులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ విధానం

- బీజేపీ కుట్రలను ప్రజలకు తెలపండి
- అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశంలో ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) :** దేశంలో మతాన్ని అడ్డం పెట్టుకుని బిజెపి పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని కమలాపూర్ వీణవంక జమ్మికుంట పట్టణాల్లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపుమేరకు ఏప్రిల్ రెండో తారీకు నుండి గ్రామస్థాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని దీంట్లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు బయట బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని దీన్ని ప్రజల్లోకి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని త్వరలో నిర్వహించే పాదయాత్రతో ప్రజల్లో బిజెపి చేస్తున్న కుట్ర పూరితమైన చర్యలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్ గౌడ్ మండలాధ్యక్షుడు పరశురాం మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య గూడెపు సారంగపాణి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య నాయకులు బాలసాని రమేష్ మోటం కుమారస్వామి మాట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రణవ్
- కొత్తపల్లి మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) :** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని అలాంటి రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ తెలిపారు. ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి మసీదులో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్, కోటి మాట్లాడుతూ, ముస్లిం లకు పరమ పవిత్రమైన పండగ రంజాన్ అని కఠిన ఉపవాస దీక్ష చేస్తూ పండుగను భక్తిశ్రద్ధలతో వారు జరుపుకుంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సజ్జు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కొత్తపల్లి ముస్లిం పెద్దలు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- రాష్ట్రంలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట అధ్యక్షుడు మామిడి సోమయ్య

**కరీంనగర్, మార్చి 28 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలతో పాటు మీడియాలో వస్తున్న అనారోగ్యకమైన భాష నియంత్రణ కు రిటైర్డ్ జడ్జీతో మీడియా కమీషన్ అవసరమని అన్నారు. శుక్రవారం వేములవాడలోని మున్నూరుకాపు సంఘం భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గం మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ..జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే మూడు సార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రజాస్వామ్యబద్ధంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడే యూనియన్ అని అన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాజన్న–సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేశారు. వేములవాడ నియోజకవర్గం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని కోరుతూ మహాసభ తీర్మానించింది. వేములవాడ నియోజకవర్గ కమిటీ ఎన్నిక. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగరి కరుణాకర్, కార్యదర్శిగా సుంకరి నరేందర్, కోశాధికారిగా బొప్ప బిక్షపతి, ఉపాధ్యక్షులుగా అవధూత శ్రీధర్, కవ్వాల సురేందర్, ఎండి షరీఫ్, సహాయ కార్యదర్శులుగా గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, గోపు ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు చల్లా రమేష్, వాసం వెంకటస్వామి, ఎగుమంటి మూర్తి రెడ్డి, కళ్యాడపు వెంకటమల్లు, చక్రహరి దేవేందర్ రాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నడిగట్ల బిక్షపతి, సయ్యద్ షబ్బీర్ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## రామంచ భరత్‌కు ఢిల్లీలో సన్మానం





**జమ్మికుంట, మార్చి 28 (నినాదం న్యూస్) :** ప్రముఖ ధూమ్ దాం కళాకారుడు, కవి, గాయకుడు, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ కు ఢిల్లీలో శుక్రవారం ఘన సన్మానం చేశారు. ఇండియన్ కరెన్సీ నోట్ల మీద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం సుమారు 100 మంది తెలంగాణ కళాకారులతో ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పలువురు తెలుగు రాష్ట్ర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని స్థాపించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ఆనాడు పరాయి పాలనలో ఉన్న మన దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులని సరిదిద్ది, దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల మీద తప్పకుండా ముద్రించాలని అన్నారు. అనంతరం ధూమ్ దాం లో పాల్గొన్న కళాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, అప్పలనాయుడు, ప్రసిద్ధ ధూంధాం కళాకారులు ఏపూరి సోమన్న, వొల్లాల వాణి, చెరుకు మల్లిక, రేలారే గంగ, ముక్కెర సంపత్, గట్టగల్ల సంజీవ, మా పల్లె శంకర్, గ్యార యాకయ్య, రేలారే గంగ దెబ్బట పుష్పలత, మేకల శ్రావణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశానికి విలువైన సంపద

- రక్తదానం మహోన్నత కార్యం.. అన్ని దానాల్లో కేల్లా గొప్పదానం రక్తదానం
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్):** యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహొత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహొన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ, నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి




అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## ఎస్ఎస్ గార్డెన్‌లో దావత్ ఎ ఇఫ్తార్

**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్) :** బొమ్మకల్లోని, ఎస్ఎస్ గార్డెన్స్ లో రంజా న్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా... లైలతుల్ ఖాదర్ ని పురస్కరించుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దావత్–ఎ–ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, మసీద్ ఇమామ్లు, ముస్లీం సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ఈ చిట్కాలను పాటిస్తే మీ కళ్లకు ధోకా ఉండదు..



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. కానీ నేటి డిజిటల్ యుగంలో చాలా మంది కంటి చూపు సమస్య బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా కళ్లద్దాలను వాడుతున్నారు. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య వస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక కంటి చూపును మెరుగు పరిచే పోషకాహారాలను తినాల్సి ఉంటుంది. వాటిల్లో బ్రొకలి మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. అలాగే కాలిఫ్లవర్, జామ పండ్లు, ఉసిరికాయలు, క్యారెట్లు వంటి ఆహారాల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో విటమిన్లు ఎ, సి, కెరోటిన్, లుటీన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి.

**నీళ్లు ముఖ్యం..**

డిజిటల్ తెరలను చూడడంతోపాటు రోజంతా బయట ఎండలో తిరిగే వారి కళ్లు త్వరగా పొడిబారి పోతుంటాయి. దీంతో కళ్లు ఎరుపెక్కి దురదలు వస్తాయి. కళ్లు మంటలుగా కూడా ఉంటాయి. అలాంటి వారు కళ్లతో వస్తువులను సరిగ్గా చూసేందుకు కూడా కొన్ని సార్లు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఈ సమస్యలు ఉన్నవారు నీళ్లను అధికంగా తాగాలి. రోజుకు కనీసం 6 నుంచి 8 గ్లాసుల నీళ్లను తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో కళ్లు పొడిబారకుండా చూసుకోవచ్చు. ఇక చాలా మంది నిత్యం ఏసీల్లో గడుపుతుంటారు. ఆఫీసుల్లో పనిచేస్తుంటారు కనుక ఏసీల్లో ఉంటారు. దీంతో అక్కడి వాతావరణం పొడిగా మారుతుంది. దీని వల్ల కూడా కళ్లు పొడిబారుతాయి. కనుక ఏసీల్లో ఎక్కువగా గడిపే వారు ఆ సమయాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది. లేదంటే దీర్ఘకాలికంగా కంటి చూపు విషయంలో సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఏసీల్లో ఉండేవారు..**

అయితే ఏసీల్లో కచ్చితంగా ఉండాల్సిందే అనుకునే వారు రూమ్‌లో హ్యుమిడిఫైర్‌ను పెట్టుకోవాలి. ఇది వాతావరణంలో తేమను అలాగే ఉంచుతుంది. దీంతో కళ్లపై ప్రభావం పడదు. కళ్లు పొడిబారకుండా ఉంటాయి. ఇక కొందరు కళ్లు దురదగా ఉంటే తరచూ నలుపుతుంటారు. దీని వల్ల కళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇలాంటి సమస్య ఉన్నవారు తమకు సమీపంలో ఉన్న కళ్ల డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో వారు కళ్ల డ్రాప్స్ ఇస్తారు. వాటిని వాడితే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అంతేకానీ కళ్లను నలపకూడదు. అలాగే దుమ్ము, ధూళి వాతావరణంలో ఉండే వారు, ద్విచక్ర వాహనాలపై ఎక్కువగా తిరిగే వారు కచ్చితంగా కళ్లకు రక్షణగా గ్లాసెస్‌ను ధరించాలి. వాహనాలపై వెళితే హెల్మెట్ ధరించాలి. దీని వల్ల కళ్లు కూడా సురక్షితంగా ఉంటాయి.

**20- 20-20 రూల్ పాటించాలి..**

మీరు రోజూ కంప్యూటర్లు, ఫోన్లను ఎక్కువగా వాడేవారు అయితే వాటి వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ఇలా చేస్తే కళ్లపై పడే అధిక భారం, ఒత్తిడి తగ్గుతాయి. కళ్లు రిలాక్స్ అవుతాయి.

# మొలకలను తింటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా..?

ప్రస్తుతం మన జీవన విధానం పూర్తిగా యాంత్రికం అయిపోయింది. దీని వల్ల చాలా మంది అధిక బరువు బారిన పడుతున్నారు. దీన్ని తగ్గించుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చాలా మందికి అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వ్యాయామం చేయడం, ఇతర సూచనలు పాటించడం చేస్తుంటారు. కానీ పోషకాల విషయంలోనే సరైన ఆహారాన్ని తీసుకోరు. ఆరోగ్యం కోసం పోషకాలు కలిగి ఉండే ఆహారాలను తీసుకోవడం తప్పనిసరి. పోషకాల విషయానికి వస్తే మొలకల్లో ఉన్నన్ని పోషకాలు ఇతర ఏ ఆహారాల్లోనూ ఉండవనే చెప్పాలి. మొలకలను తినాలని చాలా మంది సూచిస్తుంటారు కూడా. పోషకాహార నిపుణులు కూడా ఇదే విషయం చెబుతుంటారు.

**ఇలా తయారు చేయాలి..**

శనగలు, పల్లీలు, మెంతులు, అవిసె గింజలు, బార్లీ గింజలు, పెసలు వంటి అనేక దినుసులు, గింజలు, విత్తనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పెసలను చాలా సులభంగా మొలకెత్తించి తినవచ్చు. ఒక రాత్రంతా పెసలను నానబెట్టాలి. సుమారుగా 12 గంటల పాటు పెసలు నానిన తరువాత వాటిని తీసి ఒక శుభ్రమైన వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని చీకటిగా ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పొడి వాతావరణం ఉండాలి. ఇలా చేస్తే 1 నుంచి 2 రోజుల్లో మొలకలు వస్తాయి. ఇలా అన్ని రకాల గింజలను మొలకెత్తించి తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. మొలకలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది.



**నేరుగా తినకూడదు..**


మొలకల్లో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. మొలకలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మొలకలతో వంటలు, సలాడ్స్ వంటివి చేసుకుని కూడా తినవచ్చు. మొలకలు తయారయ్యాక నేరుగా అలాగే తినకూడదు. ముందుగా వాటిని కాస్త కడగాలి. లేదంటే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది నేరుగా మన శరీరంలోకి చేరుతుంది. ఆరోగ్య సమస్యలను కలగజేస్తుంది. మొలకలు తయారు అయ్యాక వాటిని కడిగి నీళ్లు లేకుండా చేసి పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా అందులోనే కాస్త కారం,ఉప్పు చల్లి తినవచ్చు. మొలకల్లో విటమిన్లు ఎ, బి1, సి, బి6, కె ఉంటాయి. వీటితోపాటు క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నిషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.



**అనేక పోషకాలు..**

మొలకల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీర నిర్మాణానికి దోహదం చేస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మొలకలను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. మొలకల్లో అనేక ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. దీని వల్ల ఉదయం మొలకలను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎప్పుడూ నీరసం, అలసట అనేవి రావు. మొలకల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినలేని వారికి మొలకలు ఒక వరం అనే చెప్పవచ్చు ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. ఇలా మొలకలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# నిద్రలో గురక పెడుతున్నారా.. చిట్కాలతో చెక్ పెట్టేయండి..!



చాలా సాధారణమైన సమస్య. ఇది బాధితున్నే కాకుండా ఇతరుల్ని కూడా ఇబ్బంది పెట్టే సమస్య. నిద్రలో గాలి పీల్చుకొంటున్నప్పుడు కొండనాలుకతో పాటు అంగిటిలోని మెత్తని భాగం కూడా అధిక ప్రకంపనలకు లోనైనప్పుడు గురక వస్తుంది. కొందరిలో ఇవి గాలి మార్గాలను పూర్తిగా లేదా అసంపూర్తిగా మూసివేసి నిద్రలేమికి కారణం అవుతుంది. గురక ను చాలామంది పట్టించుకోరు. చూసేందుకు సాధారణంగా కనిపించే సమస్యే అయినా.. పక్కనున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. దాంతో వారంతా నిద్రపోయేందుకు ఇబ్బందిపడుతుంటారు. కానీ, వాస్తవానికి గురక అనేది తీవ్రమైన వైద్య సమస్య. ఇది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియాకు సంకేతమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో ఈ సమస్య అకాల మరణాలకు దారి తీస్తుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం.. అబ్ స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా హైబీపీ, గుండెజబ్బులు, స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్, డిప్రెషన్‌తో పాటు ముందస్తు మరణాలకు దారి తీస్తుంది. ప్రకారం.. ఎవరైనా పగటిపూట అధికంగా నిద్రపోయినా.. తరుచుగా లేదంటే.. భారీగా గురకపెడుతున్నట్లుగా గుర్తిస్తే.. వైద్య సహాయం అవసరం. ఎందుకంటే ఈ దశ గురక మిమ్మల్ని ప్రాణాంతక వ్యాధుల ప్రమాదంలో పడేస్తుంది. గురకను నివారించేందుకు పలు చిట్కాలున్నాయి. వీటితో సమస్యను నివారించుకోవచ్చు. వెనుకకు తిరిగి పడుకోవడం వల్ల నాలుక, గొంతులోని ఇతర కణజాలాల ద్వారా వాయుమార్గం అడ్డుకుంటుంది. కాబట్టి, పక్కకి తిరిగి పడుకోవడానికి ప్రయత్నించండి. ఇది శ్వాస ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఫలితంగా గురక తగ్గుతుంది. రాత్రి పడుకునే ముందు భారీ భోజనం తినడం.. మద్యం సేవించడం వల్ల గొంతు కండరాలు సడలించబడతాయి. ఇది కూడా గురకకు కారణమవుతుంది. కాబట్టి నిద్రపోవడానికి కనీసం 3 గంటల ముందు భోజనం పూర్తి చేసుకోవడం మంచిది. ఇక మద్యానికి దూరంగా ఉండడం ఇంకా బెటర్. ఇక ధూమపానం గొంతు, శ్వాసనాళంలో వాపునకు కారణమవుతుంది. దాంతో గురకకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితిలో.. ధూమపానం మానేయడం వల్ల గురక సమస్య తగ్గడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక బరువు ఉన్నవారు కూడా గురక పెట్టే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితిలో బరువు తగ్గడం వల్ల వాయుమార్గాలపై కొవ్వు ఒత్తిడి తగ్గుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# ప్రపంచాన్ని ఏలుతున్న పతంజలి

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పతంజలి యోగాపీఠ్, ఇతర సంస్థల ద్వారా పేదలకు విద్య, ఆరోగ్యం, సహాయం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. పతంజలి భారతీయ సంస్కృతి, యోగా, ఆయుర్వేదాన్ని పునరుద్ధరించడమే కాకుండా దానికి ప్రపంచ గుర్తింపును కూడా ఇచ్చింది. దాని ఆధ్యాత్మిక, సాంస్కృతిక సహకారాలు లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చాయి.. పతంజలి కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉద్యమం కూడా. ఇది లక్షలాది మంది ప్రజల జీవితాలను ఆరోగ్యంగా, సమతుల్యంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో పతంజలి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించడమే కాకుండా ప్రపంచ స్థాయిలో వాటికి గుర్తింపును కూడా ఇచ్చింది. అంతర్జాతీయ బ్రాండ్లు లాభనష్టాలపై మాత్రమే దృష్టి సారిస్తుంటాయి. కానీ పతంజలి తన బ్రాండ్‌లో భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను కలుపుకుంటుంది. పతంజలి స్వావలంబనకు ప్రాధాన్యత ఇస్తుంది. పాశ్చాత్య వినియోగదారుల మాదిరిగా కాకుండా, పతంజలి భారతదేశ సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది.

**పతంజలి ఆధ్యాత్మిక లక్ష్యం:**




స్వామి రాందేవ్ నాయకత్వంలో పతంజలి యోగపీఠ్ యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యాన్ని ప్రజలకు వ్యాప్తి చేయడానికి కృషి చేసింది. యోగా ద్వారా శరీరాన్ని మనస్సును ఆరోగ్యంగా ఉంచుకునే సంప్రదాయాన్ని ఆయన ఆధునిక శాస్త్రంతో కలిపారు. దీని నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. పతంజలి యోగా శిబిరాలు, టీవీ కార్యక్రమాలు లక్షలాది మంది సహజమైన, సమతుల్య జీవితాన్ని గడపడానికి ప్రేరణనిచ్చాయి.

**సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించడం:**

గత కొన్ని దశాబ్దాలుగా పాశ్చాత్య జీవనశైలి ప్రభావం కారణంగా భారతదేశ సాంప్రదాయ వైద్య విధానాలు, ఆరోగ్య పద్ధతులు వెనుకబడిపోయాయి. కానీ పతంజలి ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యాన్ని మళ్లీ ప్రాచుర్యంలోకి తీసుకురావడం ద్వారా భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి కృషి చేసింది. ఆయుర్వేద మందులు, మూలికా ఉత్పత్తులు, సహజ జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా పతంజలి తన భారతీయ మూలాలను బలోపేతం చేసుకుంది.

**ఆధునిక ఆరోగ్యం, జీవనశైలిపై ప్రభావం:**

స్వామి రాందేవ్ యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, సహజ జీవనశైలి భావనను కూడా ప్రచారం చేశారు. ఆయన బోధనలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక శాంతి, ఆధ్యాత్మిక పురోగతికి మార్గాన్ని కూడా చూపుతాయి. వేలాది మంది అతని యోగా సెషన్లకు హాజరవుతారు. మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, ఇతర వ్యాధులలో మెరుగుదల చూస్తారు.

**పతంజలి పాత్ర ప్రత్యేకత:**

పతంజలి భారత మార్కెట్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా తన ఉనికిని చాటుకుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలలో యోగా, ఆయుర్వేదం గురించి అవగాహన పెంచడంలో పతంజలి ముఖ్యమైన పాత్ర పోషించింది. పతంజలి ఉత్పత్తులు ఇప్పుడు 20కి పైగా దేశాలలో అందుబాటులో ఉన్నాయి.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో నకిలీ వస్తువులు..




ఈ దాడిలో ఐఎస్ఐ మార్క్ లేకుండా విక్రయిస్తున్న 3500 కి పైగా ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇది మాత్రమే కాదు, ఈ ఉత్పత్తులపై నకిలీ ఐఎస్ఐ లేబుల్స్ కూడా ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో గీజర్లు, ఫుడ్ మిక్సర్లు, ఇతర రోజువారీ గృహోపకరణాలు ఉన్నాయి. ఇంటి నుండి ఆన్‌లైన్ షాపింగ్ క్రేజ్ పెరుగుతోంది. చాలా మంది ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలన్నా ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ అలాంటి ప్లాట్‌ఫారమ్‌లలో నకిలీ వస్తువులు దర్శనమిస్తున్నాయి. కానీ మీరు మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకు పొందుతున్న ఉత్పత్తులు నిజంగా అసలైనవా కాదా? మీరు ఎప్పుడైనా తెలుసుకోవడానికి ప్రయత్నించారా? గిడ్డంగి నుండి మీ ఇంటికి వస్తువులు చేరడం వెనుక ఏదో మోసం జరుగుతోంది. ఈ విషయాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గత కొన్ని రోజులుగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వివిధ ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తోంది. ఇప్పుడు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఢిల్లీ శాఖ మోహన్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న అమెజాన్ సెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గిడ్డంగులపై దాడి చేసింది. 15 గంటలకు పైగా కొనసాగిన దర్యాప్తు ఫలితాలు మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు.

**అమెజాన్ నకిలీ ఉత్పత్తులు:**

ఈ దాడిలో ఐఎస్ఐ మార్క్ లేకుండా విక్రయిస్తున్న 3500 కి పైగా ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇది మాత్రమే కాదు, ఈ ఉత్పత్తులపై నకిలీ ఐఎస్ఐ లేబుల్స్ కూడా ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో గీజర్లు, ఫుడ్ మిక్సర్లు, ఇతర రోజువారీ గృహోపకరణాలు ఉన్నాయి. దీని అర్థం ఈ ఉత్పత్తులన్నీ నకిలీవి, అంటే ఈ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నప్పుడు, నాణ్యత తక్కువగా ఉండటం వల్ల విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నకిలీ ఉత్పత్తులను అమ్మడం ద్వారా, కంపెనీలు మీ డబ్బుతోనే కాకుండా మీ జీవితాలతో కూడా ఆటలాడుతున్నాయని చెప్పడం తప్పు కాదు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ రూ.70 లక్షలు. ఢిల్లీలోని త్రినగర్‌లో ఉన్న ఫ్లిప్‌కార్ట్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కూడా దాడులు జరిగాయి. దాడి సమయంలో %దీ×ూ% బృందం %×ూ×% మార్క్, తయారీ తేదీ లేని ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బృందం దాదాపు రూ.6 లక్షల విలువైన 590 జతల స్పోర్ట్స్ ఫుట్‌వేర్‌లను స్వాధీనం చేసుకుంది.

**ఒక నెల నుండి దాడులు:**

గత ఒక నెలలో బీఐఎస్ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి కార్యకలాపాలను నిర్వహించి ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లక్నో, శ్రీపెరంబుదూర్‌లలో అనేక నాసిరకం వస్తువులను స్వాధీనం చేసుకుంది. బీఐఎస్ నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేదా కంప్లైయన్స్ సర్టిఫికేట్ (%జూజ%) లేకుండా ఈ ఉత్పత్తులను తయారు చేయడం, దిగుమతి చేసుకోవడం, పంపిణీ చేయడం, అమ్మడం నిషేధించారు.

# ఎఫ్‌డీ ఖాతాదారులకు అలెర్ట్

భారతదేశంలోని ప్రజలకు ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా నిలుస్తున్నాయి. పెట్టుబడికి భరోసాతో రాబడికి మంచి హామీ ఉండడంతో ప్రజలు ఎక్కువగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వైపు ఆసక్తి చూపుతున్నారు. అయితే బ్యాంకులు ఇటీవల కస్టమర్లను ఆకట్టుకునేందుకు ప్రత్యేక స్కీమ్స్ ప్రవేశపెట్టి అదిరిపోయే వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఏయే ఏయే ప్రత్యేక స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయో? ఓసారి చూద్దాం. దేశంలో చాలా బ్యాంకులు ఇప్పుడు సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వరకు వడ్డీ రేట్లతో ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అందిస్తున్నాయి. ఈ పరిమిత కాల ఎఫ్‌డీలు సాంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే మెరుగైన రాబడిని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొదుపును పెంచుకోవాలనుకునే పెట్టుబడిదారులకు అద్భుతమైన ఎంపికగా మారుతున్నాయని పేర్కొంటున్నారు. ఎస్‌బీఐ, ఐడీబీఐ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ %ఠ% సింధ్ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులు పోటీ వడ్డీ రేట్లతో ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్స్‌ను ప్రారంభించాయి. ఈ పథకాలు సాధారణ పెట్టుబడిదారులు, సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లతో సహా వివిధ వర్గాల పెట్టుబడిదారులకు ఉపయోగపడతాయి. అయితే ఈ పథకాల వడ్డీ రేట్లు కాలపరిమితితో పాటు




పెట్టుబడిదారుడి క్లాసిఫికేషన్ ఆధారంగా మారుతూ ఉంటాయి.

**ఎస్‌బీఐ అమృత్ వృష్టి**

ఎస్‌బీఐకు సంబంధించిన అమృత్ వృష్టి సాధారణ పౌరులకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ రేటుతో 444 రోజుల ప్రత్యేక కాలపరిమితితో వస్తుంది. ఈ పథకం మార్చి 31, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ అమృత్ కలాష్ పథకం 400 రోజుల కాలపరిమితిని కలిగి ఉంది. సాధారణ పౌరులకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.60 శాతం వడ్డీ రేటుతో వస్తుంది. ఈ ఆఫర్ మార్చి 31, 2025 వరకు చెల్లుతుంది.

**ఐడీబీఐ ఉత్సవ్**

ఐడీబీఐ బ్యాంక్‌నకు ఉత్సవ్ పేరుతో లాంచ్ చేసిన ఎఫ్‌డీ స్కీమ్ మెచ్యూరిటీ వ్యవధి ఆధారంగా మారుతూ ఉండే వడ్డీ రేట్లతో వస్తుంది. పెట్టుబడిదారులు ఈ పథకాన్ని మార్చి 31, 2025 వరకు పొందవచ్చు.

**ఇండియన్ బ్యాంక్**

ఇండియన్ బ్యాంక్ ఐఎన్‌డీ సుప్రీం, ఐఎన్‌డీ సూపర్ ఎఫ్‌డీలను అందిస్తుంది. ఇండియన్ బ్యాంక్ ఐఎన్‌డీ సుప్రీం 300 రోజులు, ఐఎన్‌డీ సూపర్ 400 రోజుల వ్యవధితో ఎఫ్‌డీ పథకాలను లాంచ్ చేసింది. ఈ పథకాల్లో సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2025గా ఉంది.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పెషల్ ఎడిషన్ ఎఫ్‌డీ 35 నెలల కాలపరిమితికి అధిక వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు వార్షిక వడ్డీ రేటు 7.35 శాతం పొందుతారు. సీనియర్ సిటిజన్లు 7.85 శాతం అంటే 0.50 శాతం ఎక్కువ రేటు పొందుతారు. ఈ పథకం మార్చి 31, 2025 వరకు అందుబాటులో ఉంటుంది.

పంజాబ్ సింధ్ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ

పంజాబ్ సింధ్ బ్యాంక్ వివిధ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీలకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. 333 రోజుల కాలపరిమితికి 7.20 శాతం, 444 రోజులకు 7.30 శాతం, 555 రోజులకు 7.45 శాతం, 777 రోజులకు 7.20 శాతం, 999 రోజులకు 6.65 శాతం వడ్డీ రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి, మార్చి 28, (నినాదం న్యూస్):**
మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు జిల్లా ఎస్పీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్వ మతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరాభావం, మానవత్వం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సద్గునాలను పెంపొందించడమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షకు 99.9 శాతం మంది విద్యార్థులు హాజరు

### -జిల్లా విద్యాధికారి డి మాధవి

**పెద్దపల్లి,మార్చి28(నినాదం న్యూస్):**
జిల్లాలో జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9 శాతం మంది విద్యా ర్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను,జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని అన్నారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని,మొత్తం 99.9% హాజరు శాతం ఉందని,పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విజయవంతంగా నడుస్తున్న మహిళా టైలర్స్ శిక్షణ కార్యక్రమం



**పెద్దపల్లి మార్చి 28 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, మహి ళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్ కుట్టడం కోసం,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తో అదనపు నిధుల నుండి జిల్లాలో 3 చోట్ల ఏర్పాటు చేయబడిన మహిళా టైలర్స్ శిక్షణ కొరకు,13 మండలాల,అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు,శనివారం నుండి తేదీ (22/03/2025 -31/03/2025) నుండి నడుస్తున్న సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల,శ్రీరాంపూర్,ఎలిగేడు, జూలపల్లి,సుల్తానాబాద్,రూరల్ అర్బన్,కమాన్పూర్ ఆదివారహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్,రామగిరి, ముత్తారం,మంథని,రూరల్ అర్బన్, ఎన్టీపీసీ,విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం,పాలకుర్తి,ధర్మారం,పెద్దపల్లి, అర్బన్ రామగుండం అర్బన్ మండలాల వారికి గత 7 రోజుల నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఓ ఈరోజు పరిశీలించారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోకు వినతి

### -ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్



**సుల్తానాబాద్, మార్చి 28(నినాదం న్యూస్):**
గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్య క్షుడు ఆవు నూరి సతీష్ కుమా ర్ ఎంపీడీవో దివ్యదర్శన రావు కు వినతి పత్రం సమర్పించా రు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో ని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు గత ఐదు నెలలుగా రావడం లేదని, వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నార ని అన్నారు. అలాగే ప్రతి నెల వేతనాలు చెల్లించా లా చర్య లు చేపట్టాలని, లేని పక్షంలో వారితో కలి సి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషాడపు ముఖేష్, ఎద్దుల శంకర య్య,యాదాసి రమేష్ తోపాటు డిఎస్పి నాయకు లు పాల్గొన్నారు.

## పి.సి.పియన్.డిటీ అడ్వైజరీ కమటీ సమావేశం



**పెద్దపల్లి మార్చి 28 (నినాదం న్యూస్):**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో, పి.సి.పియన్.డి.టి.అడ్వైజరి కమిటి సమావేశంను డా.జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ,కమీషనర్,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు. జిల్లాలో (31)స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశాము అని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్.డా.వి.వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్),డా.శ్రీదేవి, గైనకాలజిస్ట్,డా.రవీందర్ (పిడియాట్రిషియన్),శ్రీ కె.రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి,అధ్యక్షులు,శ్రీమతి సరస్వతి,జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గోన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

### -రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**పెద్దపల్లి, మార్చి 28(నినాదం న్యూస్):**
పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు,సూచనలు అందించాలని, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు,జే.అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో,రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు,అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు,పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల,విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య,సురేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి మార్చి 28(నినాదం న్యూస్):**
మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. అనంతరం సామూహిక ప్రార్థన జరిగాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.
పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు. ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు ఎంఏ హమీద్,జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్,మాజీ ఎసిపి హబీబ్ ఖాన్,జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ ఖైర్ అధ్యక్షులు సయీద్, ఎం.ఏ,మోయిద్ ఎం.ఎ.హది, జుబేర్, మసూద్ బేగ్,లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం,ఖలీల్,మతిన్,బది యొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు,సోదరీమ ణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సయ్యద్ మొబినొద్దీన్, జావిద్,ఉప్పు రాజ్ కుమార్,ఖదీర్ ఖాన్,ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్రఫ్,మొకీం, ఆదిల్ ఖాన్,తౌఫిక్,రిజ్వాన్,జహీర్, జుబేర్,రఫీ,డాక్టర్ అజీజ్,ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్,సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి,పెంచాల శ్రీధర్,పూదరి చంద్రశేఖర్,వైద శ్రీనివాస్,పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్,బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు బీఆర్ఎస్ నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## కమీషన్ల కొరడాతో రెనె హాస్పటల్లో సింగరేణి కార్మికుడు మృతి

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 28, నినాదం న్యూస్.**
26-03-2025 రోజు అనగా బుధవారం మధ్యాహ్నము మోటార్ సైకిల్ పై రామగుండం-2 ఏరియాలోని ఓసిపి త్రీ ప్రాజెక్టుకు డ్యూటీకి వస్తున్న సమయంలో ఇద్దరు కార్మికులు రోడ్డు ప్రమాదానికి గురై వైద్య సదుపాయాల కొరకు గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ కు తీసుకువెళ్లగా అక్కడ కనీస సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు లేక ఉన్నత వైద్యం కొరకు సింగరేణి హాస్పిటల్ నుండి కరీంనగర్ రెనీ హాస్పటల్ కు రిఫర్ చేయగా ఆ హాస్పిటల్లో కూడా డాక్టర్ల నిర్లక్ష్యపు చర్యల వల్ల కాలు విరిగి గాయపడిన %వీణ% హైమద్ అనే కార్మికుడు 24 గంటల తర్వాత అనగా గురువారం రాత్రి 9:00 గంటలకు రెనీ హాస్పిటల్ కరీంనగర్ నుండి హైదరాబాద్ కు తరలించగా హైదరాబాద్ డాక్టర్లు ఈ వ్యక్తి చనిపోయి చాలాసేపు అయిందని చెప్పగా కుటుంబ సభ్యులు కుప్పకూలి కన్నీరు పెట్టుకున్నారు, కేవలం కమిషన్ల కొరకు కనీస వైద్య సదుపాయాలు లేని హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం వల్లే హైమద్ చనిపోయాడని తోటి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి హాస్పిటల్స్ ని సింగరేణి రిఫరల్ నుండి తొలగించి కార్మికుల ప్రాణాలు కాపాడుట కొరకు మంచి హాస్పిటల్స్ కు రిఫరల్ లేకుండా డైరెక్ట్ గా వెళ్లే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. చికిత్స పొందుతు న్న రెండవ కార్మికుడు శ్రీనివాస్ రెడ్డి కి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, సింగరేణి హాస్పిటల్స్ లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియ మించి కార్మికులు వారి కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియూ ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసిం హారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది

- వైద్యసాయం అందించడం అభినందనీయం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 28, నినాదం న్యూస్:**
పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ 8 వ కాలనీ హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజీ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కొంద్ర మాధవి స్టాలిన్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యబృందంచే గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు అనే సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు గుండెపోటుపై అవగాహన కల్పించడంతోపాటు వారికి ఉచిత పరీక్షలు చేయించాలనే ఆలోచన గొప్పదన్నారు. గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యవంతమైన జీవతం గడుపాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య శిబిరంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు... కార్యక్రమం లో డాక్టర్ కోడం ప్రవీణ్. మూకిరి రాజు. గుడెల్లి రాంచేందర్. మారెపల్లి శ్రీను. తాళ్ళ నరేందర్. పాషా. శ్రావణ్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు..


## పుట్టినరోజునే... యువకుడి దారుణ హత్య...!

- ప్రేమ వ్యవహారంలో యువకుడు సాయికుమార్ దారుణ హత్య
- ఓ వ్యక్తి బైక్ పై వచ్చి, సాయికుమార్‌ను గొడ్డలితో విచక్షణ రహితంగా నరికి, ఆపై పరార్



**ఎలిగేడు,(సుల్తానాబాద్) మార్చి 28 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరీ తోట గ్రామంలో గురువారం రాత్రి 10 గంటల స మయంలో ఓ యువకుడు దారుణ హత్యకు గుర య్యాడు. ఆ యువకుని పుట్టినరోజు నాడే అతని ఆఖరి రోజు కావడం గ్రామం లో తీరని విషాదం నింపింది. స్థానికుల కథనం ప్రకారం... ముప్పిడి తోట గ్రామానికి చెందిన పూరెల్ల పరశు రాములు గౌడ్ , జ్యోత్స్న దంపతుల కుమారుడు సాయి కు మార్ గౌడ్ (17 ) చదువు మానేసి ఖాళీగా ఉంటు న్నాడు. అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల యువతితో గత రెండు సంవత్సరాలుగా పరిచ యం ఏర్పడి ప్రేమగామారింది. గురువారం సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆ యువతితో కలిసి పెద్దపల్లిలో కేక్ కట్ చేసి, వీరిద్దరూ వేడు కలను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం రాత్రి సమయంలో గ్రామ శివారులో తన స్నేహితులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వ హించుకొని, సరదాగా కాసేపు కూర్చుని తన స్నే హితులతో మాట్లాడుతుండగా యువతి తండ్రి నిందితుడు ముత్యం సదయ్య అనే వ్యక్తి ఓ బైక్ పై అక్కడికి వచ్చి, సాయికుమార్ ను వెనుక నుం చి గొడ్డలితో నరకడంతో వెంటనే సాయికుమార్ అక్కడి నుంచి పరుగులు తీశాడు. యువ కుడు సాయికుమార్ కొద్ది దూరం పరుగులు తీయడం తో గ్రామంలోని బొడ్రాయి మూల మలుపు వద్ద ఒకేసారి కుప్పకూలిపోయాడు. వెంటనే యువ కుడిని వెంటాడుతూ అక్కడికి వచ్చిన నిందితు డు సదయ్య విచక్షణ రహితంగా మళ్లీ సాయికు మార్ ను గోడ్డలితో దాడి చేశాడు. యువ కుడి స్నే హితులు, స్థానికులు అక్కడికి చేరుకోవడంతో నిం దితుడు సదయ్య గొడ్డలిని అక్కడే పడేసి, అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన సా యికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘట న స్థలానికి పోలీసులు చేరుకొని, పరిశీలించి మృ తదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఇంతకుముందు తన కొడుకు పై రెండు సార్లు దాడి జరగడంతో తప్పించుకున్నాడని, యు వకుడు తండ్రి జూలపల్లి ఎస్సై కి ఫిర్యాదు చేసిన ప ట్టించు కోలేదని యువకుడి తల్లిదండ్రులు ఆవే దన వ్యక్తం చేశారు. పక్కా పథకం ప్రకారమే తన కొడుకును హత్య చేసినట్లుగా సాయికుమార్ తల్లి దండ్రులు మీడియా కు వెల్లడించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రామం లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసు బం దోబస్తునుఏర్పాటుచేశారు. మృతుడి కుటుంబ స భ్యుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న పెద్ద పల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్సై, పోలీస్ సిబ్బంది గ్రామంలోని పరిస్థితిని సమీక్షించారు. నిందితుడు సదయ్యను పోలీసు లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఏకశిలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**వరంగల్ బ్యూరో, మార్చి 28, (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులు గ్రాడుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ పాటవాలు కనబరిచి, అందరి మన్ననలు పొందారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. లేలేత వయస్సు చిన్నారుల్ని ఆయన అభినందించి, గోల్డ్ మెడల్, అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులను తక్కువ అంచనా వేయవద్దని, ఇపుడు పిల్లలు 5 జి జ్ఞానంతో పుడుతున్నారని, ఇలాంటి వేడుకలు జరిపి చిన్న పిల్లల్లో దాగిన వివిధ కలలను వెలికితీసి, ప్రపంచానికి చాటాలన్నారు. ప్రిన్సిపాల్ ఎండి. బాబా మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట, పాట, మాటల్లో తర్ఫీదు ఇవ్వాలని, ఆ మహా సంకల్పంతో చేసిన కార్యక్రమమేనన్నారు. గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ చేద్దామని ప్రణాళిక తెలియజేయగానే ముందుకు వచ్చి శ్రమతో పిల్లల్ని కార్యోన్ముఖులుగా తయారుచేసిన యుకెజి మదర్ టీచర్ జయ కుమారిచ ప్లే వె ఇన్చార్జ్ నసీమా బేగం, వి. అనూష, కొరియోగ్రాఫర్ కందిక రాజులను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రవి కిరణ్, రెసిడెన్షియల్ ఇంచార్జ్ కొండేటి శ్రీనివాస్, అమర్, అరుణ్, పీఈటీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వకీల్ పల్లి గనిని తనిఖీ చేసిన డిడిఎంఎస్ మైనింగ్





**8ఇంక్లైన్ కాలనీ, 28 మార్చి, నినాదం న్యూస్ :**
వకీల్ గని ని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ బానోతు వెంకన్న తనిఖీ చేశారు. ముందుగా వారు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, మరియు ఎల్ హెచ్ డీ పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీ లో రక్షణ పై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణ పై ప్రణాళిక ను తయారు చేయడం పై, సంబంధిత అధికారులకు, సూపర్వైసర్ లకు శిక్షణ ను ఏర్పాటు చేయాలని డిడిఎంఎస్ మైనింగ్ బానోతు వెంకన్న సూచనలు సలహాలు ఇచ్చారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్ మరియు సర్వేయర్ రహమత్ అలీ పాల్గొన్నారు.

## అనంద చారి సేవలు అమోఘమైనవి



**మంథని మార్చి 28 (నినాదం న్యూస్):**
ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి సేవలు అమోఘమైవని మంథని మండల పంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ అధ్యక్షతన ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందచారి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందచారి చేసిన సేవలు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఖానాపూర్ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈ రమేష్ బాబు, మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఖానాపూర్ గ్రామ కారోబార్ అమ్మకుంటి శ్రీధర్, మల్టీపర్పస్ వర్కర్ ఆరెల్లి రిషి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ఆర్ఓ ప్లాంటు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 28(నినాదం న్యూస్):**
జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయానికి, ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు.

# క్యాన్సర్... కన్నీటిమయం

- గరీబు బిడ్డకు మాయరోగం
- మృత్యువుతో పోరాడుతున్న ములుగుపల్లి యువకుడు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం
- దాతలు ముందుకురావాలని వేడుకోలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 28, (నినాదం):** ఆర్థిక స్తోమత లేకున్నా.. కాయకష్టం చేసుకుని సంతోషంగా జీవిస్తున్న ఆ కుటుంబంలో క్యాన్సర్ మహమ్మారి కలకలం రేపింది. చేతికందిన కొడుకు ఆసరాగా నిలుస్తాడని గంపెడు ఆశలు పెట్టుకున్న ఆ తల్లిదండ్రులకు కన్నీరే మిగిల్చాడు. కష్టాల్లో కాస్త సాయం చేస్తాడని అనుకున్న కొడుకు క్యాన్సర్‌తో మంచానికే పరిమితం కావడం ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆస్పత్రి ఖర్చులకు చేతిలో అనాపైసా లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన బోనాల సంతోష్ అనే యువకుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన బోనాల బాబు కవితల ఏకైక పుత్రుడు సంతోష్ ఇంటర్ వరకు చదుకున్నాడు. అయితే చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడంతో కుటుంబానికి ఆసరాగా నిలువాలనే ఆలోచనతో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే రెండు నెలల క్రితం సంతోష్ అనార్యోగానికి గురికాగా ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోవడంతో క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారణ అయింది. విషయం తెలిసిన తల్లిదండ్రులు కుప్పకూలి పోయారు. చేతికందే కొడుకుకు కానరాని మాయరోగం వచ్చిందనే దిగులు తట్టుకోలేక పోయారు. ఎన్ని ఇబ్బందులు, ఎంత ఖర్చు అయినా తమ కొడుకును కాపాడుకోవాలనే తపనతో ఆస్పత్రుల చుట్టూ తిరగడం ప్రారంభించారు. అయితే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితులు ఉన్న ఆ తల్లిదండ్రులు తహతకు మించి ఆస్పత్రికి ఖర్చులు చేశారు. ఆస్పత్రుల్లో పరీక్షలకే సుమారు లక్ష మేర ఖర్చు చేయగా చేతిలో చిల్లిగవ్వలేకుండా పోయింది. వైద్య పరీక్షల్లో సంతోష్‌కు దవడ క్యాన్సర్‌గా వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రతి నెలా రూ.20వేల వరకు మందుల ఖర్చులే అవుతాయని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో చేసేది ఏమీ లేక హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ పథకం కింద జాయిన్ అయిన సంతోష్ చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా కనీసం మందులు తీసుకోవడానికి చేతిలో చిల్లిగవ్వ లేని తల్లిదండ్రులు దాతల కోసం ఎదురుచూపులు మొదలు పెట్టారు. ఎవరైనా సాయం చేస్తే తమ కుమారుడిని మంచి వైద్యం చేయించుకుంటామని వేడుకుంటున్నారు. ఒక్కగానొక్క కొడుకు ఆస్పత్రిలో మాయదారి రోగంతో చికిత్స పొందుతుంటే ఆ తల్లిదండ్రుల మనోవేదన వర్ణనాతీతమని చెప్పచ్చు. అయ్యో కొడుకా నీకు ఎంత పెద్ద రోగం వచ్చిందని తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకోవడం తప్పా కనీసం మందులు కొనడానికి అనా పైసా లేని ఆ తల్లిదండ్రులు ఎవరైనా దాతలు రాకపోతరా అని రోజు ఎదురు చూస్తూనే ఉన్నారు. తమ కుమారుడికి మెరుగైన వైద్యం కోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బోనాల బాబు కవితలు వేడుకుంటున్నారు. దాతలెవరైనా బోనాల సంతోష్ సెల్ నెంబర్ 9640 884020 కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా సాయం చేసి ఆదుకోవాలంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

# యువతి అదృశ్యం

- పీఎస్‌లో ఫిర్యాదుచేసిన తల్లి



**జవహర్‌నగర్, మార్చి 28 (నినాదం న్యూస్):** తల్లితో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 27 వ తారీఖున బోయని అనుష్క (16) మొబైల్ ఫోన్ లోని ఇంస్టాగ్రామ్ స్నాప్ చాట్ వంటి మొబైల్ అప్లికేషన్లను అధికంగా ఉపయోగించడం వలన బోయిని అనుష్క తల్లి రాణి ఆమెను మందలించింది. దీనికి కోపంతో అనుష్క ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు అనుష్క ఆచూకీ కోసం తల్లి రాణి చుట్టుపక్కల వెతికినా బంధువుల వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన కుమార్తె క్లాస్ మేట్ అయిన అల్వాల్ నివాసి శ్రావణ్ తో తరచూ ఇంస్టాగ్రామ్ లో మాట్లాడుతుందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సీఎం రాక

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**కొడంగల్, మార్చి 28 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పట్టణంలో వెలసిన మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్ ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం 45వ వార్షిక బ్రహోత్సవాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, మూడు హెల్త్ క్యాంపులు, రెండు అంబులెన్సులు, వైద్య సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణలో శానిటేషన్, బారికేడ్స్, పూర్తి ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డిలతో కలిసి సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 29 న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. స్వామి దర్శనం అనంతరం రాఘవేంద్ర గార్డెన్ ఫంక్షన్ హాలు లో సాయంత్రం ఇఫ్తార్ విందులో రాష్ట్ర ముఖ్య మంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాలులో జరిగే ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు, కుడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇఓ రాజేందర్ రెడ్డి, ఆర్అండ్‌బి శ్రీధర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఎడి అరుజున్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ విజయ కుమార్, ముస్తాక్ యుసూబ్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లలో..

# అప్రమత్తంగా ఉండాలి

- రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి
- డీఆర్డీఏ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 28(నినాదం న్యూస్):** జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతు న్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుండి 150 కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

NINADAM CINEMA

# రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్

## అట్లీతో అల్లుఅర్జున్ సినిమా



అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.



## రూ.700 కోట్ల బడ్జెట్‌తో..

# హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

# మంగళవారం సీక్వెల్‌లో శ్రీలీల..?



ఏండేండ్ల కిందట ఆర్ఎక్స్ 100 సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన దర్శకుడు అజయ్ భూపతి. అంచనాలు లేకుండా వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించడమే కాకుండా తొలి సినిమాతోనే నటుడు కార్తికేయని స్టార్ హీరోని చేసింది. అయితే ఆ సినిమా అనంతరం అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మహాసముద్రం ఫ్లాప్ అవ్వగా.. చాలా గ్యాప్ తీసుకుని మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తన లక్కీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా పెట్టి సినిమా తీశాడు. ప్రియదర్శి ఇందులో కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్ అయితే బాగుంటుందని దర్శకుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# ప్రభాస్ పెళ్లిపై.. కొత్త రూమర్స్



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే మనకు ఠక్కున గుర్తొచ్చే పేరు ప్రభాస్. ఆయన తోటి వాళ్లందరు పెళ్లి చేసుకొని పిల్లలతో సరదాగా గడుపుతుంటే ప్రభాస్ మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. ఆయన ఓ ఇంటివాడైతే చూడాలని తన డైహార్ట్ ఫ్యాన్స్ కలలు కంటున్నారు. అయితే ప్రభాస్ అదిగో ఇదిగో అంటున్నాడే తప్ప పెళ్లిపై ఎలాంటి ప్రకటన చేయడం లేదు. తాజాగా ప్రభాస్ పెళ్లికి సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ హల్చల్ చేస్తుంది. హైదరాబాద్ కి చెందిన ఓ బడా బిజినెస్ మెన్ కూతురిని ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడట. కృష్ణం రాజు భార్య శ్యామలా దేవి ఓ పెద్దింటి అమ్మాయిని చూసి లోలోపలే పెళ్లి పనులు మొదలు పెట్టారనే టాక్ నడుస్తుంది. ప్రభాస్ పెళ్లిపై పుకార్లు రావడం ఇదేమి కొత్త కాదు. గతంలో ఎన్నో ఇలాంటి వార్తలు బయటకు వచ్చిన అవి రూమర్స్ లాగానే మిగిలిపోయాయి. మరి ఈ వార్త కూడా రూమర్‌గానే మిగులుతుందా, లేదంటే 45 ఏళ్ల ప్రభాస్ దీనిని నిజం చేస్తాడా అన్నది చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741